# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 20 జనవరి 2024 16 పేజీలు


## అయోధ్య రాముడు.. అందరివాడు.. దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలి



2లో...



2 లో..

# పూత పూయని మామిడి తోటలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టించి మామిడి తోటలు సాగు చేసిన రైతులకు ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి మామిడి తోటలను సాగు చేయగా వాతావరణ పరిస్థితులు అనుకూలించక దిగుబడి రాక నష్టపోయి అప్పులపాలవుతున్నారు. ఒక దశలో మామిడి తోటల సాగుకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఈ ఏడాది మామిడి తోటల రైతులను వెంటాడాయి. పరిస్థితులు అనుకూలించకపోవా అని ధైర్యం చేసి ముందుకు వచ్చిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది.

తెగుళ్ల బారిన మామిడి తోటలు

దిగాలు చెందుతున్న రైతులు

వాతావరణంలో మార్పుతో పూతకు రాని మామిడి

## దావోస్‌లో అన్నీ తానై నడిపించిన ఐటి, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

తెలంగాణకు కోట్లల్లో పెట్టుబడులు తీసుకరావటంలో సక్సెస్



2లో...

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి వివిధ కంపెనీల తీసుకరావటంతో పాటు అనేక పరిశ్రమలకు కోట్లల్లో పెట్టుబడులు తీసుకరావటంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పూర్తిస్థాయిలో సక్సెస్ అయ్యారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం 54వ వార్షిక సమావేశంలో భాగంగా దావోస్‌లో జరుగుతున్న సమావేశాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అధికారులతో 15 తేదీన దావోస్‌కు చేరుకున్న వెనువెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు తనదైన శైలీలో వివిధ ప్రపంచస్థాయి కంపెనీల సిఈవోలతో సమావేశాలు నిర్వహిస్తూ ఈఎంయూ కుదుర్చుకుంటున్నారు.

## గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి



2లో...

## పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



# అయోధ్య రాముడు.. అందరివాడు.. దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- అపర అయోధ్యలో సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న ఎంపి బండి సంజయ్





మొదటి పేజ తురువాయి..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అపర అయోధ్యగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్, జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిలు రాములోరిని దర్శించుకుని, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేసారు. ఆలయానికి వచ్చిన ఎంపి బండి సంజయ్‌కుమార్‌కు ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, మేళాతాళాలతో పూర్ణకుంభంతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా పిలుపుమేరకు ఎంపి బండి సంజయ్‌కుమార్ ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛతీర్థ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బండి సంజయ్ స్వయంగా పార పట్టి చెత్త, చెదారాన్ని తొలగించి, అక్కడి పరిసరాలను పరిశుభ్రపరిచారు. ఈసందర్భంగా ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రపంచంలోని అతిపెద్ద కట్టడాలలో అయోధ్య రాములోరి మూడోవదని, శ్రీరామ చంద్రుడు అందరివాడని బండి సంజయ్ అన్నారు. ఆయోధ్య ఆలయానికి నాటి త్రేతాయుగంలో ఇహలోక వైకుంఠంగా పిలువబడుతున్న ఈ అపరఅయోధ్య ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయానికి అత్యంత దగ్గరి సంబంధాలు ఉన్నాయని, సీతారామచంద్రస్వామి అరణ్య అజ్ఞాతవాసంలో ఉన్న కాలంలో తండ్రి మరణవార్త విని, ఇల్లంద వృక్షం కింద దశరథ మహారాజుకు శార్థకర్మలు నిర్వహించిన పరమపవిత్ర ప్రదేశమని ఎంపి బండి సంజయ్ గుర్తు చేసారు. అయోధ్య రాముడు అందరి వాడని, ఆయన ఆశీస్సులతో దేశ ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని తాను మొక్కుకున్నట్లు సంజయ్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఈనెల 22న అధికారికంగా సెలవు ప్రకటించాలని బండి సంజయ్ డిమాండ్ చేసారు. ఆయన వెంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కంకణాల సురేందర్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, సంపెల్లి సంపత్‌రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, ఆకుల రాజేందర్, సింగిరెడ్డి తిరుపతిరెడ్డిలతో పాటు పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

# దావోస్‌లో అన్నీ తానై నడిపించిన ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు





మొదటి పేజ తురువాయి..

తెలంగాణలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు హైదరాబాద్‌లో వారికి పూర్తిస్థాయిలో మెరుగైన సౌకర్యాలు కల్పించటంతో పాటు వారికి భరోసాను కల్పించారు. దీనిలో భాగంగా ప్రపంచ కంపెనీల సిఈవోలతో శ్రీధర్‌బాబు తనదైన శైలిలో మాటా ్లడి వారిని హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేవిధంగా చేశారు. వీరిలో సిస్ట్రా గ్రూప్ సీఈవో పియర్ వెర్జాట్, దీనిద్వారా హైదరాబాద్‌లో 1000మంది సభ్యుల అడ్వాన్స్‌డ్ ఫర్ డిజిటల్ డిజైన్ అండ్ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టు మేనేజ్ మెంటును ఈ కంపెనీ ఏర్పాటు చేస్తుంది. అదేవిధంగా ఆదాని గ్రూప్ సంస్థ చైర్మన్ గౌతమ్ ఆదానితో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు పరిశ్రమలను హైదరాబాద్‌కు తీసుక రావటంలో శ్రీదర్‌బాబు సఫలీకృతుడైనారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీరాం కోసూరితో సమావేశమై అతని కంపెనీలైన యుఎస్ ఆధారిత థెరప్యూటిక్స్ కంపెనీ, బ్లిల్డింగ్ డ్రగ్స్ లాంటి పరి శ్రమలకు హైదరాబాద్ స్వాగతం పలికింది. అదేవిధంగా హెల్త్ కేర్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ అయిన మెడ్‌ట్రానిక్, సీఈవో జెఫ్రీ ఎస్ మార్తాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు సమావేశం అయి తెలంగాణలో వారి పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరింప జేశారు. ఈ విధంగా దావోస్‌కు చేరుకున్న నాటినుండి తెలంగాణలో పెట్టుబడులు వివిధ కంపెనీల నుండి తీసుకరావటంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు సక్సెస్ అయ్యారు.

# పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

మొదటి పేజ తురువాయి..






శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు ఓటరు నమోదు కార్యక్రమం, పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం, ప్రత్యేక ఓటరు నమోదు క్యాంప్‌ల ఏర్పాటు, పెండింగ్ ఫారంల పరిష్కారం, పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడారు. జనవరి 20, 21 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయం జరుగుతుందని, పెద్దపల్లి పార్లమెంట్ కౌంటింగ్ కేంద్రం ప్రతిపాదనలు కట్టుదిట్టంగా రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు సిహెచ్.మధుమోహన్, వి.హనుమ నాయక్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, షఫీ, ఈశ్వర్, సీనియర్ అసిస్టెంట్ వజాహత్ అలీ, ఐటి సిబ్బంది కిరణ్, వర ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పూత పూయని మామిడి తోటలు

మొదటి పేజ తురువాయి..

గత సంవత్సరం ఈదురుగాలులు, అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతులు ఈ ఏడాది జనవరి పూర్తి కావస్తున్నా మామిడి చెట్లకు పూత రాకపోవడంతో దిగాలు చెందుతున్నారు. పరిస్థితి ఏమిటా అని ఆందోళన చెందుతున్నారు. డిసెంబర్‌లోనే మామిడి చెట్లకు పూత రావాలి. నేటికీ జాడ లేని పూతతో ఆలోచనలో పడ్డారు. ఒక వైపు వర్షాభావ పరిస్థితులు మరో వైపు పొగతో కూడిన మంచు కురవడం కారణంగా పూత పూయడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించగా వాతావరణంలో వచ్చిన మార్పు కారణంగా పూత పూయడం లేదని సమాధానం ఇస్తున్నారే తప్ప సమస్యకు పరిష్కార మార్గం దొరకడం లేదు. ప్రకృతి సిద్ధంగా రావాల్సిన పూతకు కూడా ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. అక్కడక్కడా పూత వచ్చినప్పటికీ పొగ మంచు కారణంగా రాలి కింద పడుతుండడంతో సమస్య మళ్లీ మొదటికి వస్తుంది. ఈ క్రమంలో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి మామిడి తోటలను కాంట్రాక్టుకు తీసుకున్న కాంట్రాక్టర్లు తల బాదుకుంటున్నారు. మామిడి దిగుబడి వచ్చినా రాకపోయినా చేసుకున్న ఒప్పందం ప్రకారం పైసలు చెల్లించాల్సిందే. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించకపోవడంతో చేతులెత్తేసే పరిస్థితి నెలకొంది. ఎకరానికి రూ. 50 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు పేర్కొంటున్నారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పెట్టుబడి పెట్టగా పూత రాకపోగా తెగుళ్లు సోకడంతో రైతులు మరింత కుంగిపోతున్నారు. అదనంగా పెట్టుబడి పెట్టి తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ తెగుళ్లు అదుపులోకి రాకపోవడంతో అయోమయంలో పడ్డారు. ఆకుమచ్చ పురుగు, పేను బంక, ఆకు నల్లి తెగుళ్లు, మామిడి చెట్లకు సోకినట్లు రైతులు పేర్కొంటున్నారు. ఉద్యానవన శాఖ అధికారులను, సైంటిస్టులను సంప్రదించి తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ అదుపులోకి రావడం లేదు. ఇదే పరిస్థితి మరో నెల రోజుల పాటు కొనసాగితే మామిడి దిగుబడిపై రతులు ఆశలు వదులుకోవాల్సిందే. ఎకరానికి ఐదు నుండి పది టన్నులు మామిడి దిగుబడి కావాలి. ఇంత వరకు పూత పూయకపోవడం, మామిడి తోటలు తెగుళ్ల బారిన పడడం తదితర పరిస్థితులను గమనిస్తే దిగుబడి మరింత తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో పెట్టిన పెట్టుబడి పూడక అప్పులపాలు కాక తప్పదంటున్నారు. ముందుగా మామిడి చెట్లకు పూత వస్తేనే కాయలు కాసి ఆ తరువాత పండ్లు వచ్చే అవకాశం ఉంటుంది. పూతే పూయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలి. క్రమక్రమంగా మామిడి తోటల సాగు విస్తీర్ణం తగ్గిపోతుంది. తీవ్ర నష్టాలు వస్తుండడంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. గత సంవత్సరం నష్టపోయిన మామిడి తోటల రైతులు చెట్లను నరికి వంట చెరుకుగా వినియోగించారు. మామిడి తోటల స్థానంలో ప్రత్యామ్నాయంగా వరి తదితర పంటలను సాగు చేశారు. ఈ ఏడాది కూడా పరిస్థితులు అదే విధంగా ఉన్నాయి. ఒకవేళ కష్టించి పండించినప్పటికీ ప్రతి ఏటా మే మాసంలో ఈదురుగాలులు, అకాల వర్షాలు సహజంగా వస్తుంటాయి. ఈ నేపథ్యంలో మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్టపోక తప్పదు. ముందస్తుగానే మామిడి తోటల రైతులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక్కసారి మామిడి తోటలను కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్లు రెండవసారి ముందుకు రాని పరిస్థితి. ఇప్పటికే చాలా చోట్ల మామిడి తోటలను నరికి వంట చెరుకుగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మామిడి దిగుబడి తగ్గి వేసవిలో పచ్చడి మామిడి కాయలకు, పండ్లకు విపరీతంగా డిమాండ్ పెరుగుతుంది. ధర కూడా విపరీతంగా పలుకుతుంది. గత వేసవిలో కిలో మామిడి పండ్లు రూ. 100 వరకు ధర పలికింది. పరిస్థితులు ఇలానే కొనసాగితే ఈ ఏడాది కూడా ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఏది ఏమైనప్పటికీ మామిడి తోటల సాగు రైతులకు లాభసాటిగా ఉండడం లేదు. ప్రతి ఏటా రైతులు సంక్షోభంలో కూరుకుపోతున్నారు. ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి తెగుళ్ల నివారణకు సూచనలు ఇవ్వడంతో పాటు మామిడి దిగుబడికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు.

## గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజ తురువాయి..

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనవరి 26న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల కొరకు ముందుగానే ఆయా శాఖల అధికారులు సమీక్షించుకొని పనులు చేపట్టాలని, ఎక్కడ ప్రోటోకాల్ ఉల్లంఘన జరగకుండా చూసుకోవాలని అన్నారు. కుర్చీలు, మంచినీరు తదితర ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వీప్ అవగాహన, ప్రభుత్వం ద్వారా విద్యావ్యవస్థలో కల్పిస్తున్న సౌకర్యాలపై పిల్లల ద్వారా లఘు కార్యక్రమాలను నిర్వహించేలా ప్రాధాన్యతను ఇవ్వాలని, వివిధ శాఖలు స్టాల్లను ఏర్పాటు చేయాలని, కార్యక్రమాలన్ని ప్రణాళిక బద్ధంగా జరిగేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో, ఇతర కార్యక్రమాలలో ఎక్కడా ప్లాస్టిక్ బాటిల్స్ వాడకూడదని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్‌ఓ పవన్ కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీఓలు మహేశ్వర్, రాజు, డిఆర్డీఓ శ్రీలత, సిపిఓ కొమురయ్య, వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్, డిడబ్ల్యూఓ సరస్వతి, వైద్యాధికారి లలితాదేవి, పోలీస్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డి నాయకత్వంలో బిజెపి బలోపేతం అయింది.. జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా తిరిగి రెండోవ సారి గంగాడి కృష్ణారెడ్డి నియామకం కావడం నేతలకు, కార్యకర్తలకు మరింత బలం చేకూర్చినట ్లయిందని, కృష్ణారెడ్డి నాయకత్వంలో కరీంనగర్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఆశించిన దానికన్న ఎక్కువ బలం పుంజుకుందని జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు అన్నారు. శు క్రవారం హుజురాబాద్‌లో కృష్ణారెడ్డి రెండోవసారి అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పూలమాలవేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నేత ఎర్రబెల్లి సంపత్‌రావు మాట్లాడుతూ కృష్ణారెడ్డి చదువుకునే రోజుల్లోనే ఎబివిపిలో పూర్తి సమయం కార్యకర్తగా తమిళనాడు రాష్ట్రంలో పనిచేసాడని, విధ్యార్థుల, విద్యారంగ సమస్యలపై ఆయన అనేక ఉద్యమాలు చేసారని సంపత్‌రావు కొనియాడారు. బిజెపిలో నియోజకవర్గ కన్వీనర్‌గా, జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి, పటిష్టతకు ఎనలేని కృషి చేసాడని, ఆయన అంకితభావాన్ని గుర్తించి, 2020లో కృష్ణారెడ్డికి జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర అధిష్టానం అవకాశం కల్పించిందన్నారు. కృష్ణారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా జిల్లా నలుమూలాల తిరిగి బిజెపి పార్టీని ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు తీసుకెళ్లిన ఘనత కృష్ణారెడ్డికే దక్కుతుందని సంపత్‌రావు కొనియాడారు. కృష్ణారెడ్డి నాయకత్వంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక ఆందోళన కార్యక్రమాలు చేసారన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల చెంతకు తీసుకెళ్లడంలో కృష్ణారెడ్డి ఎంతో కృషి చేసారని కొనియాడారు. ఆయనకు ఉన్న క్రమశిక్షణ, పోరాట ప్రతిమ గుర్తించిన బిజెపి రాష్ట్ర పార్టీ అధిష్టానం రెండోవ సారి వారికి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించారని, వారి నాయకత్వంలో బిజెపిని కరీంనగర్ జిల్లాలో నలుమూలాల మరింత బలోపేతం అవుతుందని సంపత్‌రావు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, వీణవంక మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, పల్లాపు రవి, భూపతి ప్రవీణ్, మోడం రాజులతో పాటు పలువురు బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన బిజెవైఎం మండల అధ్యక్షుడు పుస్కూరి రాంబాబు తండ్రి పుస్కూరి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ శుక్రవారం పంగిడిపల్లి గ్రామంలో రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తండ్రి మరణానికి గల కారణాలను రాంబాబు, సంజయ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం గౌడ్, హన్మకొండ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గౌతం రెడ్డి, కో కన్వీనర్ మాట్ల రమేష్, కమలాపూర్ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంతోష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పనిచేయుచున్నటువంటి సాంకేతిక సహాయకులు కె. సంతోష్ ఈనెల 10న మృతిచెందారు. కాగా శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల పంచాయతీ అధికారి జి. విమల, సిబ్బంది సంతోష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాబు, విమల ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 72 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం అందించడంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండల ఉపాధీ హామీ సిబ్బంది, జిల్లా ఈసీల సంఘం, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రసహాయకులు, జిపి డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆఫీస్ సబార్డినేటర్లు సహకరించారు.

## మృతుని కటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన యైటింక్లయిన్‌కాలనీకి చెందిన యాట చంద్రయ్య దశ దిన కర్మ శుక్రవారం జరిగింది. రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు శుక్రవారం యైటింక్లయిన్‌కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రయ్య కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. చంద్రయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 18వ డివిజన్ ఇన్‌ఛార్జి, యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి 25 కిలోల బియ్యాన్ని చంద్రయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, సీనియర్ లీడర్ మారుపాక ఓదెలు, మహిళా అధ్యక్షురాలు బండారి సునీత, యువ నాయకులు అవినాష్, మారం కుమార్, బూర్ల సంపత్, గూడెల్లి పూర్ణ చందర్ తదితరులున్నారు.



## 21న పెద్దపల్లిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డెలిగేట్స్ సమావేశం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ నాయకుల డెలిగేట్స్ సమావేశం ఈ నెల 21న ఆదివారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో ఉదయం 10గంటలకు ఏర్పాటు చేయనున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య తెలిపారు. జిల్లాలోని దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం అయా గ్రామాలలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘాన్ని గ్రామ స్థాయిలో నిర్మాణం చేయడం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 14 మండలాలు, మూడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ కమిటీల నిర్మాణం చేసి భవిష్యత్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘంలో పని చేస్తున్న జిల్లా కమిటీ, డివిజన్ కమిటీలు, మండల కమిటీలు, మున్సిపాలిటీ ఏరియా కమిటీల బాధ్యులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఇటీవల ఎమ్మెల్యేగా ఎన్నికైన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మినారాయణను సన్మానించనున్నట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## మృతి చెందిన బిజెపి నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి బండి సంజయ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని మోత్కులగూడెం కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు, జమ్మికుంట గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పొనగంటి శంకరయ్య ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి జమ్మికుంట మండల శాఖ అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి నాయకులు గాండ్ల సంపత్, ఠాగూర్ రాజేష్, కిషన్, శ్రీనివాస్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యవసాయ కూలి మృతి



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరే రాజు (32) అనే వ్యవసాయ కూలీ శుక్రవారం అదే గ్రామానికి చెందిన మ్యాక రామ్ నర్సయ్య కు వ్యవసాయ కూలి పని వెళ్ళి నారును మోస్తూ ప్రమాదవశాత్తు బోర్లబొక్కల పడి ఊపిరి ఆడక మృతి చెందాడు. మృతునికి తల్లిదండ్రులతో పాటు భార్య రజిత కలదు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. వంశీకృష్ణ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని మోత్కులగూడెం కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు, జమ్మికుంట గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పొనగంటి శంకరయ్య, కోరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలువురు మృతుల కుటుంబ సభ్యులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి ఫోటోలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొల్నేని సత్యనారాయణ రావు, బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, పోల్సాని సమ్మారావు, కామిశెట్టి మల్లయ్య, ఎగ్గేటి కుమారస్వామి, మొగిళి, సురేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఓటు నమోదు కానీ వారు నమోదు చేసుకోవాలి

**తహశీల్దార్ బి. యాకన్న**

*ఓదెల, ప్రభాత వార్త:*

18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు అలాగే ఇప్పటి వరకు ఓటు హక్కు నమోదు కానీ వారి కోసం జనవరి 20, 21వ తేదిలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ బి. యాకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లడుతూ.... మండలంలోని వివిధ గ్రామాల్లో 19 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, అలాగే 01.01.2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫారం నెంబర్ 6 ద్వారా, సవరణల కోసం ఫారం నెంబర్ 8 ద్వారా, తొలగింపు కోసం ఫారం 7 ద్వారా దరఖాస్తులను నింపి సంబంధిత బిఎల్ఓలకు అందజేయాలని, ఓటర్లు ఒకే చోట తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1950(43 ఆఫ్ 1950)లోని సెక్షన్ 31 ప్రకారం ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో ఓటు కలిగి ఉంటే 1 సంవత్సరం జైలు శిక్ష లేదా




జరిమానా లేదా రెండు విధించబడతాయని, ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటర్ గా నమోదు అయినట్లయితే మీరు నివసించని చిరునామా నుండి మీ ఓటును తొలగించడానికి ఫారం - 7 ఉపయోగించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మీరు ప్రస్తుత నివసిస్తున్న చిరునామాలో ఓటర్ జాబితాలో ఉండేలా చూసుకోవాలని వారన్నారు.

## ఏఈ పై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ శ్రీధర్

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం పొత్కపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఏఈ రాజమల్లు విధులు నిర్వహిస్తుండగా విధులకు ఆటంకం కలిగించి, దౌర్జన్యం చేశాడని ఏఈ రాజమల్లు పొత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇందుర్తి గ్రామానికి చెందిన కంకణాల పవన్ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

## చర్లపల్లి విద్యార్థులకు తానా ప్రశంసా పత్రాలు

**విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో త్రిమూర్తుల పాత్ర ప్రధానం-కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాల్**

*నడికూడ,(ప్రభాతవార్త:*

నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వందే విశ్వమాతరం కార్యక్ర మంలో భాగంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించిన అమ్మా, నాన్న, గురువు శతక పద్యార్చన పోటీలలో ప్రశంస పత్రాలు పొందిన విద్యార్థుల అభినందన కార్య క్రమంలో స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి ప్రధానో పాధ్యా యులు నూతి వేణుగోపాల్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థుల పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి దైవ స్వరూపులు,త్రిమూర్తులైన అమ్మా నాన్న గురువుల పాత్ర నిర్వచనీయమైనదని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే తల్లిదండ్రులకు నమస్క రించడం, గురువుల పట్ల సంస్కా రము కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి విద్యార్థులను అభి నందించారు. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 18 తేదీనా పది లక్షల మంది విద్యా ర్థులతో సామూహికంగా అమ్మా నాన్న గురువు శతక పద్యార్చన పోటీలు నిర్వ హించిన తానా అధ్యక్షులు శృంగ వరపు నిరంజన్, వందే విశ్వ మాతరం చైర్మన్ తాళ్లూరి జయశేఖర్, ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమల్ల శ్రీనివాస్, గ్రూప్ సభ్యులకు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యయులు అచ్చ సుదర్శన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలం పల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి,అంగన్వాడి టీచర్లు లక్ష్మి, సంధ్య, విద్యా వాలంటీర్లు బాబురావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*గార్ల, జనవరి19 (ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని సంఘం నాయకులతో కలిసి ఆయన చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారంలో ముందుండి కృషి చేస్తు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం విద్యరంగంపై చేస్తున్న కృషికి సహకరిస్తు ప్రభుత్వ విద్య బలోపేతానికి తమవంతు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల కాంగ్రేస్ అధ్యక్షులు ధనియాకుల రామారావు, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.భద్రునాయక్, మండల అధ్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్, నాయకులు వై.ఎల్లయ్య, టి.తులసిదాసు, షరీఫ్, జి.వెంకట్‌రాం, అబ్దుల్‌ఖదీర్, విజయ, పార్వతి, బాయమ్మ, సుశీల, తదితరులున్నారు.



## చిన్నారి వైద్యఖర్చులకు ఆర్థిక సాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :*

మణుగూరు పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన తగరంపూడి వెంకటరమణ కుమారుడు అవనిస్తేజ్ అనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండడంతో చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం నాసిరెడ్డి వినయకుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రస్టు నిర్వాహకులు, శ్రీభార్గవ ఆటోమొబైల్స్ హీరో షోరూం యజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, సుంకిరెడ్డి వీరారెడ్డి, షోరూం సిబ్బంది గుడ్ల రమేష్, మీసాల కోటేశ్వరి, సిరిమల్లె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :*

మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్డి భవన్ నిర్మాణానికి రూపకల్పన చేయడం జరిగిందని, త్వరలోనే విధివిధానాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆలేటి అశోక్‌రెడ్డి, ట్రెజరర్ గాయం అవినాష్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, సిరపు గణేష్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, మైత్రి వెంకటరెడ్డి, శ్యామల అశోక్‌రెడ్డి, మేరెడ్డి సురేందర్, బంకు శ్రీనివాసరెడ్డి, మౌనిక వెంకటరెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవిభజన హామీల అమలుకై టీజేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రసదస్సు

*అశ్వాపురం,జనవరి19,(ప్రభాతవార్త.*

రాష్ట్ర విభజన హామీల అమలులో కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని ఎండగడుతూ ఈ నెల 21న హైదరాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో టీజేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రసదస్సును జయప్రదం చేయాలని టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రసదస్సు పోస్టర్‌ను శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్‌తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం వలన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కృష్ణా జలాల్లో వాటా తేల్చలేదని ఉద్యోగుల విభజన జరగలేదని వాటిపై పోరాడేందుకు టీజేఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రసదస్సుకు మేధావులు విద్యావంతులు నిరుద్యోగులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.




## టీడీఎస్‌పై అవగాహన సదస్సు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్సి ంగ్ అధికారులకు ఆదాయ పన్ను శాఖ ఆధ్వర్యంలో కలెక్ట రేట్‌లో ని ఆడిటోరియం లో ఇ-టీడీఎస్ ఫైలింగ్, టాక్స్ చెల్లింపులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆదాయపన్ను చెల్లింపుల విషయంలో అధికారులు కేంద్ర ప్రభుత్వ నియమనిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇన్కమ్‌టాక్స్ జాయింట్ కమిషనర్ టి.మహేంద్ర అన్నారు. ఈ మేరకు అధికారులకు ఆదాయపన్నుల చెల్లింపు, త్రైమాసిక, వార్షిక రిటర్న్ దాఖలుపై కేంద్ర ప్రభుత్వ ఆదాయపన్నుశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి మాధవి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అధికారులు పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. టీడీఎస్ క్వార్టర్లీ స్టేట్మెంట్స్ సమయానికి ఫైల్‌చేయాలని సూచించారు. లేదంటే రూ.200 ఫెనాల్టీ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఓ పి.నరసింహారెడ్డి, ఏటీవో రాజేంద్రకుమార్, ఇన్కమ్‌టాక్స్ ఇన్స్పెక్టర్ గీత, ఎస్టీవో కె.శ్రీనివాస్, వీరేందర్, జిల్లాలోని అన్నిశాఖల డీడీవోలతోపాటు ట్రెజరరీ, ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

## 21న 5ఇ టెక్నాలజీ అండ్ స్కిల్ సెంటర్ ప్రారంభం

*జనగామ టౌన్, జనవరి 19 (ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో 5ఇ టెక్నాలజీ అండ్ స్కిల్ సెంటర్‌ను ఈనెల 21న (ఆదివారం) ప్రారంభించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు నర్సింహారాజు కేశెపెద్ది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ యుటిలేజేషన్ అనేది దేశం ఎదుర్కొంటున్న సమస్యలలో అన్నింటికన్నా తీవ్రమైనదని, మన విద్యార్థులు, యువకులు వర్కింగ్ ప్రొఫెషనల్స్‌లో ఉన్న ప్రతిభాపాటవాలు పూర్తిస్థాయిలో వినియోగపడటం లేదనే తీవ్ర సమస్యకు పరిష్కారంగా 5ఇ స్థాపించబడిందన్నారు. ప్రపంచస్థాయిలో ఉన్న ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ అవకాశాలపై అవగాహన లేకపోవడం, సరైనసమయంలో గైడెన్స్ అందకపోవడం డిగ్రీ, ఇంజనీర్ ఫైనల్ ఇయర్ వరకు ప్రొఫైలింగ్ స్టార్ట్ చేయకపోవడం అనేవి ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయన్నారు. మన జనగామ ప్రాంత విద్యార్థులు, యువకులకు ఈ ఛాలెంజెస్‌ను తగ్గించడానికి సాఫ్ట్వేర్ అండ్ లీడర్‌షిప్ రంగంలో 28ఏండ్ల అనుభవం కలిగిన ఖిలాషాపురం గ్రామానికిచెందిన తాను జనగామలో టెక్నాలజీ అండ్ స్కిల్‌సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. సెంటర్‌సేవలను వినియోగించుకొని మీరు, మీ పిల్లలు మరింత నైపుణ్యతను సాధించి గ్లోబల్ ఛాంపియన్స్‌గా ఎదగాలని కోరారు.

# గుంతలు పడిన రోడ్డుకు కొత్తపల్లి గ్రామస్థుల శ్రమదానం



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం కొత్తపల్లి ఎల్లమ్మ గుడి నుండి శిలాజినగర్ వరకు గుంతలు పడిన బీటీ రోడ్డుకు శుక్రవారం గ్రామస్తులు శ్రమదానం చేశారు. దారిపోడువున గుంతలు పడిన రోడ్డుకు మట్టిపోసి శ్రమదానం నిర్వహించారు. టీడీపీ హాయంలో వేసిన బీటీ రోడ్డుకు ఇంతవరకు మోక్షం కలుగక దారిపొడువున గుంతలు పడి అధ్వాన్నంగా మారి రహదారి వెంబడి నడువలేని పరిస్థితి నెలకొనివుండగా, విధిలేని పరిస్థితిలో శ్రమదానం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. కొత్తపల్లి ఎల్లమ్మ గుడి నుండి శిలాజినగర్ సరిహద్దు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని పెద్ద ఎత్తున ధర్నాలు-రాస్తారోకోలు, భిక్షాటన చేసి రోడ్డుపై వరినాట్లు వేసిన గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. మాజీ మంత్రి కెటిఆర్ ఎన్నికల ముందు ఆగ మేఘాల మీద డబుల్ రోడ్డు మంజూరయిందని శిలాఫలకం వేసిన నేటి వరకు పనులు జాడ కనిపించడంలేదని మండిపడ్డారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో గుర్తుకు రాని డబుల్ రోడ్డు ఎన్నికల ముందు గుర్తుకు వచ్చి గాలి మాటలతో కాలయాపన చేశారే తప్ప ఈ ప్రాంతానికి ఒరుగబెట్టింది ఏమిలేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హాయంలో అప్పటి మంత్రి సుద్దాల దేవయ్య వేసిన రోడ్డు తప్ప మళ్లీ రోడ్డు వేయలేదన్నారు. దారిపొడువున గుంతలు పడి దారి వెంబడి బస్సులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని, గర్భిణీ స్త్రీలు ఆస్పత్రికి పోవాలన్నా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైన ప్రభుత్వం డబుల్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో శివసేన రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఉమ్మడి జిల్లా ఇంచార్జీ గౌటు గణేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దూరి పర్శగౌడ్, అరకటి మల్లేశం, రాజగౌడ్, శంకర్, మహేందర్‌రెడ్డి, రాజేష్, సంజీవ్, రాజనర్సు లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌కు పిఆర్టీయు టిఎస్ డైరీ అందజేసిన సంఘ నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి 2024 సంవత్సరపు పిఆర్టీయుటిఎస్ ఉపాధ్యాయ సంఘం డైరీని అందజేసిన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు రైస్‌మిల్లర్స్ ఘనంగా సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను గంభీరావుపేట మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. సిరిసిల్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు మండల రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో రైస్‌మిల్ యజమానులు ఉప్పల కృష్ణమూర్తి, శివకుమార్, శనిగరపు బాలరాజు, రేణికింది శ్రీధర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ అధ్యక్షులకు ఘనంగా సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మూడవ సారి రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షులుగా ఎన్నికయిన జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణను గంభీరావుపేట మండల బీజేపీ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు కుశిగుంపుల రవిగౌడ్, శనిగరం సర్వోత్తమ్, ఎర్ర భాస్కర్‌లు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై జిల్లా స్థాయి చిత్ర లేఖనం పోటీలు

వేములవాడ, ప్రభాతవార్త.

పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ క్లబ్‌లో భాగంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో చిత్ర లేఖనం పోటీలను శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలు, అవగాహనపై ఈ పోటీలను వేములవాడ రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా మర్రిపల్లి కస్తూర్బా బాలికల పాఠశాలలో నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలను వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి పరిశీలించారు.

## సురక్ష బీమా యోజనతో ఆర్థిక భద్రత చేకూరుతుంది

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రధాన మంత్రి జీవన జ్యోతి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాల ద్వారా కుటుంబాలకు ఎంతో ఆర్థిక భద్రత చేకూరుతుందని గోదావరిఖని లక్ష్మీనగర్ కెడిసిసి బ్యాంక్ మేనేజర్ సుద్దాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని లక్ష్మీనగర్‌లో ఖాతాదారుడైన భోగరాజు అనే ఖాతాదారుడు గుండెపోటుతో మరణించాడు. ఆయన కెడిసిసి బ్యాంక్ గోదావరిఖని వారు పిఎం జెజెబివైలో ఇన్సూరెన్స్ చేయించాడు. అకాల మృతి చెందడంతో నామిని అయిన నాగమణికి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారులు ప్రధాన మంత్రి జీవన జ్యోతి సురక్ష బీమాలు చేయించుకుంటే జరగరాని వ్యవస్థ జరుగుతే ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కీర్తన, ఎస్ఐ శ్రీనివాస్, శివ రమాదేవి, రవళి తదితరులున్నారు.

## కిష్టంపేట గ్రామంలో అయోధ్య అక్షింతల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో అయోధ్య సీతారామస్వామి అక్షంతలను గ్రామ సర్పంచ్ అంబిరి కల్పన నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో ఆలయ ప్రారంభోత్సవం జరుగుతుండగా, ఈ కార్యక్రమంలో భాగంగా అయోధ్య నుంచి వచ్చిన స్వామి వారి అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒగిలే శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు బాణాల గంగారేడ్డి, కొమ్ము రమేష్, యువకులు గణేష్, పవన్, ప్రసాద్, నాగిరెడ్డి, గోపాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆర్పీఎఫ్ కవాతు

పాలకుర్తి, జనవరి 19 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తా నుంచి ప్రధాన రహదారులపై రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) పోలీసులు శుక్రవారం కవాతు నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని మండలకేంద్రంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించినట్లు స్థానిక సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు. ఈసందర్భంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆఫీసర్లకు సీఐ విశ్వేశ్వర్ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీకాంత్, శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 22న సెలవు ప్రకటించాలి : తపస్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఈనెల 22 సోమవారం రోజున అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రతిష్టాపనోత్సవం సందర్భంగా సెలవు ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జగిత్యాల జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశమంతా ఆరోజు పండుగ వాతావరణం ఉంటుంది. కావున సెలవు ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్‌రావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి గడ్డం మైపాల్‌రెడ్డి, మండల నాయకులు రఘునందన్, రజనీకాంత్, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :

భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ యమధర్మరాజు దేవాలయంలో శుక్రవారం అర్చకులు రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో మన్యుసూక్తం, ఆయుష్యసూక్తంతో అభిషేకం, హోమం, హారతి, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు, స్థానికులు శ్రీ యమధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

# ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడిన నిందితుల అరెస్ట్

-అరెస్ట్ వివరాలు వెల్లడించిన డిఎస్పి రవీంధర్‌రెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్, కోరుట్ల ప్రాంతాల్లో పలు ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుండి చోరి సొత్తు రికవరీ చేసినట్లు మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి తెలిపారు. మెట్‌పల్లి డిఎస్పి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. వివరాళ్ళోకి వెళితే...మెట్‌పల్లికి చెందిన షేక్ హైదర్, మోర్తాడ్‌కు చెందిన ఎర్ర వెంకటి, కోర్వ సంతోష్‌లు అను ముగ్గురు వ్యక్తులకు గత ఆరు నెలల కిందట జైలులో పరిచయమవ్వగా...జైలు నుండి విడుదలై వచ్చాక డబ్బులు సులభంగా సంపాదించవాలని దురాలోచనలతో దేవాలయాల్లో దొంగతనాలు చేయాలని అనుకుని ముగ్గురు వ్యక్తులు కలిసి గత రెండు నెలల కిందట మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో హుండి ఎత్తుకెళ్ళారు. గత 15 రోజుల క్రితం కోరుట్ల పట్టణంలోని ఎల్లమ్మ గుడిలో హుండి ఎత్తుకెళ్ళారు. ఆ తర్వాత రోజు ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో పోచమ్మ గుడిలో హుండి పగలగొట్టి బంగారం, వెండి ఎత్తుకెళ్ళగా...నాలుగు రోజుల క్రితం కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలోని వాగు ఒడ్డున ఉన్న రామాలయంలో హుండి పగులగొట్టి అందులోని నగదు ఎత్తుకెళ్ళారు. ఈ నెల 16న అర్ధరాత్రి మెట్‌పల్లి మండలంలోని రామలచ్చక్కపేటలోని శివాలయం, జగ్గాసాగర్‌లోని రామాలయం, గంగమ్మ దేవాలయం, ఆత్మనగర్ గ్రామంలోని మల్లన్నగుడి, హనుమాన్ ఆలయాల్లో తాళాలు పగులగొట్టి వెండి, బంగారం అభరణాలు, నగదు దోచుకెళ్ళారు. వరుస దేవాలయాల దొంగతనాల దృష్ట్యా మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి, మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్‌లు రెండు



టీంలుగా ఏర్పడి...పక్కా సమాచారం మేరకు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను ముత్యంపేట గ్రామ శివారులోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి ప్యాషన్ ప్రో మోటర్ సైకిల్, రూ.9వేల నగదు, 14 తులాల వెండి అభరణాలు స్వాధీనం చేసుకున్నారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ కానిస్టేబుల్‌లు కిరణ్, సంతోష్‌లకు రివార్డులను అందజేశారు.

# రోడ్డెక్కిన గ్రామస్థులు

-న్యాయం చేయాలంటూ రాస్తారోకో

-పోలీసుల వైఫల్యంతో విద్యార్థుల, ప్రయాణీకుల అవస్థలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో న్యాయం చేయాలంటూ గ్రామస్థులు శుక్రవారం సుమారు 1500మంది రోడ్డుపై బైఠాయించి రాస్తారోకొ ధర్నా చేపట్టారు. గ్రామానికి చెందిన ఒక కుటుంబానికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో గ్రామదేవతల గుడులున్నాయి. కాగా గుడికి సంబంధించిన స్థలాన్ని, తోవను ఇంతకాలం సాగు చేసుకున్నారు. అయితే గ్రామ దేవతలకు సంబంధించిన భూమి వదిలి వేయడంతోపాటు అక్కడికి వెళ్ళేందుకు ఉన్న నాలుగు అడుగుల తోవను కూడా వదిలిపెట్టి సాగు చేసుకోవాలని గ్రామ పెద్దమనుషులు తీర్మానం చేసి సదరు కుటుంబాన్ని అడుగగా ఒప్పుకుని గతంలో హద్దులు ఏర్పాటు చేశారు. ఇది ఇలా ఉంటే గత కొద్ది రోజుల క్రితం విడిసి సభ్యులు రోడ్డుపై మొరం పోయించి హద్దులు ఏర్పాటు చేశారు. కాగా వారం రోజుల క్రితం తోవను దున్నడంతో పాటు వరి నాట్లు వేశారు. ఈ విషయమై విడిసి సభ్యులు పోలీసులను ఆశ్రయించగా తోవ ఇవ్వకపోగా...సదరు కుటుంబ సభ్యులు విడిసి సభ్యులపై సాంఘిక బహిష్కరణ చేశారంటూ ఫిర్యాదు చేశారు. ఈ విషయమై గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి యధావిధిగా రోడ్డు వేయించి ఇచ్చి విడిసి సభ్యులపై పెట్టిన తప్పుడు కేసును ఎత్తివేయాలంటూ సుమారు మూడు గంటలపాటు ధర్నా రాస్తారోకొ నిర్వహించారు. ఎస్సై ఉమాసాగర్ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని గ్రామస్థులను మెప్పించే ప్రయత్నం చేయగా న్యాయం జరిగేంత వరకు రాస్తారోకొ



విడిచేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. చివరికి మధ్యవర్తుల ద్వారా పాత విధానంగా ఇచ్చేందుకు భూ యాజమాని అంగీకరించడంతో రాస్తారోకొను విరమించారు.

పోలీసుల వైఫల్యం...

రాస్తారోకొ ధర్నా కార్యక్రమాన్ని విరమింపజేయడంలో పోలీసులు వైఫల్యం చెందారు అంటే అవునని వాదనలు వినిపిస్తున్నాయి. సుమారు మూడు గంటల పాటు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకొ ధర్నా నిర్వహిస్తుంటే పోలీసులు ఎంత నచ్చజెపిపన గ్రామస్థులు వినకపోవడంతో పోలీసులు ఏమి చేయలేక చేతులు ఎత్తివేయడంతో ప్రయాణికులు, విద్యార్థులు అసహనానికి గురయ్యారు.

## బైపాస్ రహదారి సర్వేను అడ్డుకున్న రైతులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని మేడిపల్లి బైపాస్ జాతీయ రహదారి భూ సర్వేను వెల్లుల్ల, బండలింగాపూర్, మేడిపల్లి రైతులు శుక్రవారం అడ్డుకున్నారు. వివరాళ్ళోకి వెళితే...జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బైపాస్ రోడ్డు కోసం భూసేకరణ నిమిత్తం మేడిపల్లి వద్ద భూమి సర్వే చేయడానికి సర్వేయర్లు వెళ్ళగా...తమ భూములు ఇచ్చేది లేదని ఆయా గ్రామాల రైతులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న మెట్‌పల్లి ఆర్డీఒ మధు, తహసీల్దార్ శేఖర్ మేడపల్లి వెళ్ళి రైతులను సముదాయించారు. కాగా తమ విలువైన భూములు తీసుకుంటే ఆత్మహత్యే శరణ్యమని రైతులు అధికారులకు కరకండిగా తెలిపారు. రహదారి కోసం విలువైన భూములకు ప్రభుత్వం చెల్లించే పరిహారం ఏమాత్రం సరిపోదని, వ్యవసాయ భూములు ఇవ్వమని గతంలో నిర్ణయించిన అలైన్మెంట్ ప్రకారంబైపాస్ రహదారి నిర్మించాలని లేకపోతే జాతీయ రహదారి గుండా నిర్మించాలని తేల్చి చెప్పారు. సర్వే చేయనివ్వాలని, సంబంధితాధికారులు పరిశీలించి పరిహారం నిర్ణయిస్తారాని ఆర్డీఒ రైతులను సముదాయించినా...రైతులు వినకపోవడంతో అధికారులు వెనుదిరిగారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో మండలంలోని ఎర్దండి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని ఎస్ఐ ఉమాసాగర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. కాగా రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులు ప్రభాకర్ 82 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 35 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు. . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లెడ లక్ష్మణ గంగాధర్, సెక్రటరి రెబ్బటి రాజశేఖర్, మాజీ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి, సభ్యులు జెడి సుమన్, నాంపల్లి రమేష్, భూమేష్, గణేష్, మోహన్, రాజేందర్, పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్ ప్రభాత వార్త:

మైనార్టీ గురుకుల పాఠశాల,కళాశాలల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి 5 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు,నేటి నుండి దరఖాస్తులు ఆరంభం కానున్నాయని ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎలాంటి ఫీజు లేకుండా ఫిబ్రవరి 6లోపు ఆన్ లైన్ లో డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. టీయంఆర్ ఈఐఎస్.తెలంగాణ.గౌట్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.నాణ్యమైన భోజనంతో పాటుగా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఉత్తమమైన భోధన అందిస్తున్నామని అన్నారు.ఇతర వివరాల కొరకు 79950 57932,86393 44647 సంప్రదించాన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను శుక్రవారం ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు పాఠశాలలోని గది, భోజనశాల, స్టోర్ రూంలతో పాటు తరగతి గదులను పరిశీలించి హాస్టల్‌లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఎమ్మెల్యే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కార్యాలయంలోని విద్యార్థుల హాజరు ప్రక్రియను, అడ్మిషన్ల రిజిష్టర్లను పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏమైనా సమస్యలుంటే తన దృష్టి తీసుకరావాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధితాధికారులు, తదితరులున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గుడ్ మార్నింగ్ కోరుట్ల


మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారానికే గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కోరుట ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. శుక్రవారం గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలలో డ్రైనేజి, సిసి రోడ్డు సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కారించాలని ఆధికారులను ఆదేశించారు. వలన రైతులకు ఇబ్బందిగా ఉందని రైతులు ఎమ్మెల్యేకు విన్నవించగా...స్పందించిన ఎమ్మెల్యే డి.ఇతో మాట్లాడి పరిష్కారించాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పనులపై అధికారులతో మాట్లాడి పరిష్కారించాలని ఆదేశించారు. అలాగే వలువురికి వైద్య సేవలు అందించారు.

## వైభవంగా కళ్యాణ బ్రహ్మోత్సవాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల దసరా గుట్టపైన ప్రహ్లాద సహిత శ్రీలక్ష్మి నృసింహ క్షేత్రంలో కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైన మహ సుదర్శన యాగం కార్యక్రమంలో భాగంగా...ఉదయం శ్రీ మహాగణపతి పూజ స్వస్తి పుణ్యహ వచనం, ఆలయ శుద్ధి, ఋత్విక్ వరణం, పంచ గవ్య ప్రాశనం, అంకురార్పణ కార్యక్రమం, వాస్తు, సర్వతోభద్ర మండప అవాహనం, నవ గృహ పూజ, కర్కరి కలశ స్థాపన, శ్రీలక్ష్మి నరసింహస్వామి మూల విగ్రహాలకు, ఉత్సవ విగ్రహాలకు పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామ పూజ, అగ్ని ప్రతిష్ఠా, శ్రీమహా గణపతి హోమం, దేవి, లక్ష్మి, సరస్వతి, మహ విష్ణు, రుద్ర మంటప హోమాలు నిర్వహించారు. శ్రీ మహా సుదర్శన యాగం ప్రారంభం, ధ్వజారోహణం, భేరి పూజ, దేవితాఆహ్వానం, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నంబి గోపాల కృష్ణ శర్మ, మనోహర్ శర్మ, రాజేంద్ర శర్మ, కిషన్ శర్మ, చౌట్‌పల్లి గంగాప్రసాద్ దీక్షితులు, రాజాగౌతమ్ శర్మ, పాలెం రాజేశ్వరశర్మ, శివరాం శర్మ, శితికంఠ శర్మ, షణ్ముఖ శర్మ, విఠల్ శాస్త్రి, గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు తోగిటి అంజయ్య, ఆలయ కమిటి సభ్యులు సురకంటి నారాయణ, జలపతి, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



వీర్నపల్లి, ప్రభాతవార్త:
శాంతిబద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ అన్నారు. వీర్నపల్లి ఎస్సైగా శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పలు రికార్డులు, నేరాల వివరాలను తెలుసుకున్నారు. సిబ్బందితో సమావేశమై మండల పరిస్తితిపై ఆరా తీశారు. బాధ్యతలు చేపట్టిన రమేష్ సిబ్బందితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

-మత్తుపదార్థాలకు బానిసలవ్వొద్దు

మత్తు పదార్థాలకు యువత బానిసలు కావొద్దని ఎస్సై రమేష్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. యాంటీ డ్రగ్ కమిటీలు మత్తు పదార్థాల నిర్మూలకు కృషి చేయా లని కోరారు. గంజాయితోపాటు మాదకద్ర వ్యాలను వినియోగించే వ్యక్తుల వివరాలు పోలీసులకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఏఎస్సై రాజిరెడ్డి, సిబ్బంది నర్సయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లును నియంత్రించలేని ఎక్సైజ్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి

### - ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపూరి సూర్య డిమాండ్



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కల్తీ కల్లును అరికట్టలేని ఎక్సైజ్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపూరి సూర్య హాజరై మాట్లాడారు. నీరా, కల్లు అమ్మడానికి సొసైటీల అనుమతులు పొంది ఆర్థిక దురాశతో నిషేధిత డైజోఫాం, ఆల్ఫాజోలం, క్లోరోఫామ్ వంటి మత్తు పదార్థాలను కలిపి అమాయక ప్రాణాలను బలికుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 రోజులలో ముగ్గురు ప్రాణాలు ఈ కల్తీ కల్లుకు బలయ్యాయని అన్నారు. రామగుండంప్రాంతంలో రెండు సొసైటీల ఆధ్వర్యంలో దాదాపు 12, 13 కల్లు డిపోలు నడుస్తున్నాయని, దురాశకు పోయి కల్తీ కల్లును ఈ డిపోలు అమ్మడం జరుగుతుందని, వీళ్ల ఇచ్చే మామూళ్లకు ఆశపడి ఎక్సైజ్ శాఖ అధికారులు కల్తీ కల్లుపై ఎలాంటి నియంత్రణ చేయకుండా పరోక్షంగా అమాయకుల ప్రాణాలు పోవడానికికారణం అవుతున్నారని ఆరోపించారు. గత ఆరు ఏడు సంవత్సరాలుగా ఇక్కడే ఎక్సైజ్ సిఐగా పాతుకుపోయిన ఖని ఎక్సైజ్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు సాదుల శివ, ఆసాల నవీన్‌తోపాటు రేణుకుంట్ల ప్రీతం, రాణవేణి సుదీర్ కుమార్, దబ్బెట గోపికృష్ణ, భూసారపు రాజు, ఎలకపల్లి సురేష్, వినయ్, కరీం, గౌస్ తదితరులున్నారు.

## జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సైనిక్ విద్యార్థులు



చొప్పదండి ప్రభాతవార్త:
అజిమ్ ప్రేమ్ జి యూనివర్సిటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష 2023లో సైనిక్ స్కూల్ కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ యొక్క విద్య సంవత్సరం 2023-24 అజిమ్ ప్రేమ్ జి యూనివర్సిటి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల కళాశాల 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధజంచి ఇంటర్వ్యూకు ఎంపిక అయ్యారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నుండి 52 మంది విద్యార్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కాగా సైనిక పాఠశాల కళాశాల రుక్మాపూర్ నుండి 20 మంది విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. దీనికి విద్యార్థులు యొక్క కృషి, పట్టుదలే కారణమని అన్నారు. ఈ యొక్క ఫలితాల పట్ల సెక్రటరి డా. ఈ నవీన్ నికోలస్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ విజయానికి కారకులైన అద్యాపక బృందాన్ని ఉత్తీర్ణత సాధించి విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కల్నల్ కె.సి. రావు, ప్రిన్సిపాల్ సి. హెచ్. లచ్చయ్యలు అభినందించారు.

## సాయిబాబా ఆలయంలో స్వచ్ఛ్ టీర్త్

చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని సాయిబాబా ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్‌ల ఆద్వర్యంలో పట్టణంలోని స్వచ్ఛ్ టీర్త్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్ సాయిబాబా ఆలయం, ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్, ఎన్విరాన్‌మెట్ ఇంజనీరు శివాని, వార్డు ఆఫీసర్లు నెహ్రు యువజన కేంద్రం పట్టణ దృక్షులు చల్లా అనూష్ మెప్మా, ఆర్పీలు పాల్గోన్నారు.

## రుక్మాపూర్ లో రైతు పోలాల సందర్శన



చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిదిలోని రుక్మాపూర్ గ్రామంలో రైతు పోలాలను మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ సందర్శించారు. రైతులకు ఎరువులు మోతాదులో వాడుతూ బాస్వరం ఎరువులు దుక్కిలో వేసుకోవాలని, పై పాటు వేసుకున్న చొ జింక్ లోపాలు రావడం జరగుతుందని తెలిపారు. జింక్ లోపాలు గమనించినచొ జింక్ 2 గ్రాములు ఈటర్ నీటికి పిచికారి చేసుకుంటే జింక్ లోపాలు సవరించవచ్చని అన్నారు. వరిలో తెగలు గమనించినచో మ్యాంకోజీబ్ ప్లస్ కార్బబెండిజయం 3 గ్రాములు లీటర్ నీటికి పిచికారి చేసుకున్నచో తెగులు నివారించవచ్చని అన్నారు. మొగి పురుగు ఉధృతి గమనించినచో నత్రజని ఎరువు మోతాదులో వాడుకుంటూ ఇమమేక్టిన్ బెంజ్యేట్ 80 గ్రాములు ఎకరానికి లేదా టెట్రానిలపోల్ 100 ఎం.ఎల్. ఎకరానికి పిచికారి చేసుకున్నచో మొగి పురుగును నివారించవచ్చని తెలిపారు.

---




# రాజన్న సిరిసిల్ల వార్త

## కెకె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



సిరిసిల్ల బ్యూరో, జనవరి 19, ప్రభాతవార్త :
బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిరిసిల్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులకు నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బూట్ల రుక్కుంబాయి సుదర్శన్, పాలిస్టర్ అసోసియేష్ ఉపాద్యక్షుడు బూట్ల నవీన్, బూట్ల లత, శ్రీరాం సత్యనారాయణ, కోడం అంబదాస్, బండారి అశోక్, నల్ల ప్రదీప్, వేముల వెంకటేశం, బొద్దుల శ్రీనివాస్, ఏనుగుల లక్ష్మన్, ఎక్కలదేవి లింగమూర్తి, బిజెపికి చెందిన కోడం శ్రీనివాస్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, ఆకునూరి బాల్‌రాజు, గడ్డం నర్సయ్య, సూర దేవరాజ్, వైద్య శివప్రసాద్, గొనె ఎల్లప్ప, ఎల్లె లక్ష్మినారాయణ, కాముని వనిత, కల్లూరి చందన, తాటిపాముల దామోదర్, బైరినేని రాము తదితరులు పాల్గొన్నారు.

## నాగారం చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

రుదర్రంగి ప్రభాతవార్త :
ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు రుద్రంగి మండల కేంద్రంలోని నాగారం చెరువును ఇరిగేషన్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యలయంలో గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గామస్తులతో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోగా రుద్రంగి రైతులు నాగారం చెరువు లీక్ అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా దీనిపై స్పందించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే ఇరిగేషన్ అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారి చేయడంతో శుక్రవారం స్థానిక రైతులతో నాగారం చెరువును ఇరిగేషన్ అధికారులు పరిశీలించి మరమ్మత్తుకు గల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య శ్రీరామ అక్షింతల వితరణ



గోదావరిఖని, ప్రభాతవార్త.
అయోధ్య శ్రీరామ అక్షింతల వితరణ కార్యక్రమం ఎఫ్‌సిఐలో శుక్రవారం జరిగింది. వెంకటేశ్వర స్వామి దేవాలయం గౌరవ అధ్యక్షులు సొమారపు లావణ్య అరుణ్ కుమార్, నర్సింహ రావు, పవన్ అయ్యగారి ఆధ్వర్యంలో ఏరియాలో శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సిఐ శివాలయం నుంచి ప్రారంభించి, ఆర్‌ఎఫ్‌సిఎల్ జిఎంకు, క్వార్టర్స్‌లో ఎంప్లాయిస్‌కి అయోధ్య రామ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్, వెంకటి, శ్యామల, మహిళలు, కోలాట బృందం తదితరులున్నారు.

# రియల్... ఢమాల్

- పదేండ్లు ఆంక్షలతో... కుదేలు అయిన రియల్ ఎస్టేట్
- తగ్గిన రిజిస్ట్రేషన్లు - ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ అంతంత మాత్రమే
- ఇకనైనా ఆంక్షలు తొలగేనా ? - పాత విధానమే బాగు
- కొత్త సర్కారుపై రియాల్టర్ల ఆశలు




**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:** గడిచిన 8 నెలలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించింది. రిజిస్ట్రేషన్ ఆఫీసులో రోజుకు 80 నుంచి 90 డాక్యుమెంట్లు అవుతుండేవి. ఇప్పుడు 30 కంటే ఎక్కువ కావడం లేదని ఓ దస్తావేజు లేకరి తెలిపారు. గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్లపై విధించిన ఆంక్షల ఫలితమే రియల్ ఎస్టేట్ మందగించడానికి కారణమని అభిప్రాయ పడుతున్నారు. గతంలో అగ్రికల్చర్ డాక్యుమెంట్లను కూడా రిజిస్ట్రేషన్ జరిగేవి. 10గుంటల అగ్రికల్చర్ డాక్యుమెంట్ ఉంటే అందులో నుంచి గుంట, రెండు గుంటలు రిజిస్ట్రేషన్ చేసే వీలు ఉండేది. కానీ, టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి డాక్యుమెంట్ ఆంక్షలు పెట్టి డాక్యుమెంట్లో ఉన్న 10గుంటలు మొత్తం రిజిస్ట్రేషన్ చేయాలని నిబంధనలు పెట్టడంతో అలాంటి డాక్యుమెంట్లన్నీ క్రయ విక్రయాలు లేక అలాగే ఆగిపోయాయి. అలాగే జిపిఎ, ఎజిపి డాక్యుమెంట్లను సైతం రిజిస్ట్రేషన్ చేయడం లేదు. కమర్షియల్ డాక్యుమెంట్ల ద్వారా ప్రభుత్వానికి భారీగా స్టాంప్ డ్యూటీ చేకూరుతుంది. ధరణి ద్వారా అయ్యే అగ్రికల్చర్ డాక్యుమెంట్ల ద్వారా నామమాత్రపు స్టాంప్ డ్యూటీ మాత్రమే వెళుతుంది. గత ఎనిమిది నెలలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టిన వారు క్రయ విక్రయాలు లేక అప్పులు తెచ్చిన చోట మిత్తీలు కట్టలేక సతమతమవుతున్నారు. రిజిస్ట్రేషన్లోని ఆంక్షలు అన్ని తొలగించి, గత పది సంవత్సరాల క్రితం ఎలాగైతే రిజిస్ట్రేషన్ అయ్యాయో అలాగే అన్ని డాక్యుమెంట్లకు రిజిస్ట్రేషన్ చేస్తేనే ప్రభుత్వానికి ఆదాయంతోపాటు రియల్ ఎస్టేట్ పుంజుకునే అవకాశాలు ఉన్నాయని రియల్ ఎస్టేట్లో అనుభవం ఉన్న వారు అభిప్రాయ పడుతున్నారు. పట్టణ శివారులో ఉండే వ్యవసాయ భూములు ఎకరా 60లక్షల నుంచి 80లక్షల వరకు అమ్ముడుపోయాయి. వీటిని ఎక్కువ శాతం ఐటి ఇండస్ట్రీలో ఉండేవారు కొనుగోలు చేశారు. ప్రస్తుతం అమ్ముదామంటే కొనే వారు లేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారికి డాక్యుమెంట్ కటాఫ్ డేట్ 2020 ఆగస్టు 26 వరకు మాత్రమే ఉండటంతో కొత్తగా ప్లాట్ కొనుక్కొని ఇల్లు నిర్మించుకుందామంటే మున్సిపల్ నుంచి పర్మిషన్ రాదు. రియల్ ఎస్టేట్ నిర్మాణ రంగంపై ఆధారపడి వందల సంఖ్యలో వృత్తిదారులు జీవిస్తున్నారు. ఈ వ్యాపారాలు మందగించడంతో పనులు లేక నిత్యవసరాలకు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యతరగతి వారు, చిరు ఉద్యోగులు పైసా పైసా కూడబెట్టి ఎవరికైనా అప్పుగా ఇస్తే తిరిగి రావని చిన్న చితక ప్లాట్లు కొనుక్కున్న వారు సైతం పిల్లల పెళ్లిలకు, చదువులకు అమ్ముకుందామంటే బేరాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే సిరిసిల్ల పట్టణంలోని శాంతి నగర్ శివారులో సర్వే నెంబర్ 73, 65, 64తోపాటు కలెక్టరేట్ వరకు ఇండస్ట్రియల్ జోన్లో ఉండటంతో ఇల్లు నిర్మించుకునే వారికి పర్మిషన్ రావడం లేదు. గత ఐదు సంవత్సరాలుగా పోరాడుతున్న ఫలితం లేదని ప్లాట్ యాజమానులు వాపోతున్నారు. ఈ సమస్యలపై స్థానిక అధికార కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్లాట్ యాజమానులు కోరుతున్నారు.

### రిజిస్ట్రేషన్లపై ఆంక్షలు తొలగించాలి

**- వెల్ది రమేష్, రియల్ ఎస్టేట్ వ్యాపారి, సిరిసిల్ల**



రిజిస్ట్రేషన్ పాత విధానంలో కొనసాగించాలి. అన్ని రకాల డాక్యుమెంట్లకు రిజిస్ట్రేషన్ చేస్తేనే పుంజుకుంటుంది. లక్షలు పెట్టుబడి పెట్టి వ్యాపారం లేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం మున్సిపల్ రిజిస్ట్రేషన్ శాఖలో నిబంధనలను సరళీకృతం చేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తోడ్పడాలని కోరుకుంటున్నాం.

### వ్యాపారం మందకొడిగా సాగుతుంది

**- ఏనుగుల లక్ష్మణ్, వ్యాపారి సిరిసిల్ల**



గత కొద్ది నెలలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించింది. ముఖ్యంగా సిరిసిల్లలో చేనేతకు సంబంధించిన డబ్బులు ప్రభుత్వం నుంచి ఆగిపోవడంతో లావాదేవీలు నిలిచిపోయాయి. అలాగే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లపై ఆంక్షలు తొలగించి, అగ్రికల్చర్, నాన్ అగ్రికల్చర్ భూములను రిజిస్ట్రేషన్ చేస్తేనే వ్యాపారం సక్రమంగా నడుస్తుంది. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని కోరుకుంటున్నాం.

# ఏరియా వర్క్‌షాప్‌లో ప్రాక్టికల్ పరీక్షలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్‌షాప్‌లో టెండాల్ సూపర్ వైజర్ (అండర్ గ్రౌండ్), టెండాల్ (అండర్ గ్రౌండ్), టెండాల్ (ఉపరితల), రోప్ స్ప్లైసర్, కార్పెంటర్ల పదోన్నతులకు ప్రాక్టికల్ పరీక్షలను కమిటీ అధికారులు ఎస్ఓటుజిఎం రామోహన్, ఎజిఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఏరియా ఇంజనీర్ రామూర్తి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఎస్ఓటుజిఎం మాట్లాడుతూ పరీక్షలను పూర్తి పారదర్శకతతో అధికారుల సమక్షంలో నిర్వహించామని తెలిపారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలకు 13 మంది ఉద్యోగులు హాజరు అవటం జరిగిందని, వీరికి కమిటీ అధికారుల సమక్షంలో పరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (ఈఅండ్ఎం) ఏరియా వర్క్‌షాప్ జితేందర్ సింగ్, డివైఎస్‌పి రాజ్‌కుమార్, డివైపిఎం అని నరేన్ చక్రవర్తి, సీనియర్ అసిస్టెంట్ అన్వేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లింగంపేటను సందర్శించిన నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్వేత సింగ్



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం లింగంపేట గ్రామాన్ని నాబార్డ్ అధికారులు శుక్రవారం సందర్శించారు. జాతీయయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో సేఫ్-సేల్ఫ్ ఎంప్లాయిడ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో లింగంపేట గ్రామంలో నిర్మించిన రూరల్ హాట్ (గ్రామీణ సంత)ను హైదరాబాద్ నాబార్డ్ డిజిఎం శ్వేత సింగ్ తెలంగాణ రీజనల్ కార్యాలయం నుంచి సందర్శించారు. గ్రామీణ సంత నిర్మాణ స్థలం నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ దువ్వుల లక్ష్మిని సేఫ్ సంస్థ ప్రతినిధిని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ సంత స్థలంలో నిర్మించిన రెండు షెడ్‌లను, స్టోర్ రూం, టాయిలెట్ రూంలను పరిశీలించారు. నాబార్డ్ డిజిఎం శ్వేత సింగ్ మాట్లాడుతూ గ్రామీణ సంత నిర్మాణం నిమిత్తం నాబార్డ్ నుంచి రూ.15లక్షలు మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఈ నిధులతో పనులు జరగడం అభినందనీయమని అన్నారు. త్వరలో నాబార్డ్ ఉన్నతాధికారులతో వచ్చి రూరల్ హాట్ ప్రారంభించడం జరుగుతుందని, సంత ఏర్పాటు ద్వారా 40, 50 కుటుంబాలకు ఉపాధి లభించడంతోపాటు రహదారి వెంట వెళ్లే వారికి, చుట్టూ పక్కల గ్రామాల వారికి కూరగాయలు, పండ్లు, ఇతర నిత్యవసర వస్తువులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దువ్వుల లక్ష్మి, నాబార్డ్ ఎజిఎం మనోహర్ రెడ్డి, నాబార్డ్ ఓఎఫ్‌డిడి డిపార్ట్‌మెంట్ కన్సల్టెంట్ విజయ్, సేఫ్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దువ్వుల అశోక్, ఉప సర్పంచ్ ముకుంద రావు, రూరల్ హాట్ నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శి, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల బకాయిలు చెల్లిస్తాం

- వస్త్ర పరిశ్రమ, నేత కార్మికులకు అండగా ఉంటాం
- చీరల పేరుతో బతుకులు ఆగం చేసిన ఘనత కెటిఆర్‌దే
- మొసలి కన్నీరు కారుస్తున్న బండి సంజయ్
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 19, ప్రభాతవార్త :** బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని వస్త్ర పరిశ్రమ, నేత కార్మికులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న సమయంలో కెటిఆర్‌కు ఇక్కడి సమస్యలు గుర్తుకు రాలేదని విమర్శించారు. ఏకపక్ష నిర్ణయాలతో వస్త్ర పరిశ్రమను నిర్వీర్యం చేశాడని మండిపడ్డారు. చేనేత వృత్తిని నమ్ముకుని బతుకుతున్న వారి బతుకుల్ని చీకటి మయం చేశాడని ఆరోపించారు. బతుకమ్మ చీరల పేరుతో కొందరి చేతుల్లో ప్రభుత్వ ఆర్డర్లు కేంద్రీకృతం కావడంతో పరిశ్రమ దెబ్బతిందన్నారు. బతుకమ్మ చీరలు వచ్చిన తరువాతనే మ్యాక్స్ సొసైటీలు, ఎస్ఎస్ఐ యూనిట్లు పుట్టుకొచ్చాయని మరమగ్గాలు లేకున్నా వారికి ఆర్డర్లు ఇచ్చి పరిశ్రమను కెటిఆర్ నాశనం చేశాడని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తరువాత ముఖ్యమంత్రిగా కెటిఆర్ చలామణి అయ్యారని బతుకమ్మ చీరల బకాయిలు ఎందుకు చెల్లించలేదని ఆయన ప్రశ్నించారు. చీరల బకాయిలు ఎరగా చూపిస్తూ రాజకీయంగా పబ్బం గడుపుకున్నాడని ఈ విషయాన్ని సిరిసిల్ల ప్రజలు ఆలోచించాలన్నారు. అభివృద్ధి చేసిన అని ప్రచారం చేసుకుంటున్న కెటిఆర్ మున్సిపల్‌కు సంబంధించిన విద్యుత్ బిల్లులు కూడ చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయడం చేసిన అభివృద్ధికి నిదర్శనమన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పార్లమెంట్ ఎన్నికలు ఉండడంతో చేనేత రంగంపై మొసలి కన్నీరు కార్పుతున్నారని కెకె మహేందర్ రెడ్డి ఆరోపించారు. చేనేత పై జీఎస్టీ కేంద్రం విధించినపుడు సంజయ్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 40 రోజులవుతుందని పరిశ్రమ బందుకు కాంగ్రెస్‌కు సంబంధం లేదని కెకె స్పష్టం చేశారు. ఎన్నికల కోసమే బండి ప్రేమను ఒలకబోస్తున్నాడని పేర్కొన్నారు. బతుకమ్మ చీరల బకాయిలు సుమారు 250 కోట్ల వరకు ఉంటాయని వీటిని చెల్లించేందుకు బాధ్యత తీసుకుంటామని తెలిపారు. సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి తమ ఆస్తులను అమ్మి చేశారని అధికారంలో ఉన్నపుడు కెటిఆర్ ఎందుకు బిల్లులు ఇప్పించలేదని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్నాయని ఆత్మీయ సమ్మేళనం పేరుతో బురిడి కొట్టిచ్చే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారని దశల వారిగా ఇస్తారని తెలిపారు. ఇక్కడి పరిశ్రమ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, ఆకునూరి బాల్‌రాజు, గడ్డం నర్సయ్య, సూర దేవరాజ్, వైద్య శివప్రసాద్, గోనె ఎల్లప్ప, ఎల్లె లక్ష్మీనారాయణ, కాముని వనిత, కల్లూరి చందన, తాటిపాముల దామోదర్, బైరినేని రాము తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికలపై ఏఐటియుసి సమీక్ష

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గెలుపుపై శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశంలో సమీక్షించారు. యూనియన్ అధ్యక్షులు వి.సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యే, ఐఎన్‌టియుసి గెలుపు కోసం డబ్బులు, మద్యం, విలువైన కానుకలు పంచి ఏఐటియుసిని ఓడించాలని ఎంతో ప్రయత్నించారని, ఐనప్పటికీ కార్మికులు నమ్మకంతో ఏఐటియుసిని గెలిపించారని అన్నారు. ఆయా ఏరియాల నాయకులు కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని అన్నారు. యూనియన్‌లోకి పాత నాయకులు తగ్గి కమిటీల్లో కొత్త వారికి అవకాశం కల్పిస్తూ వారిని ప్రోత్సహించాలిన అన్నారు. ప్రధాన కార్యదర్శి కె.రాజకుమార్ ఆయా బ్రాంచిల నిర్మాణపరమైన విషయాలపై మాట్లాడారు. అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, కేంద్ర నాయకులు సారయ్య, ఎల్.ప్రకాష్, వెంకటస్వామి, వీర భద్రయ్య, వైవి.రావు, మడ్డి ఎల్లయ్య, ముసుకె సమ్మయ్యలతోపాటు 11 ఏరియాల బ్రాంచి కార్యదర్శులు తదితరులు మాట్లాడారు. అన్ని ప్రాంతాల నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.



# రోడ్డు కల్వర్టు పనుల పరిశీలన



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్ కాకతీయ నగర్‌లోని రోడ్డు కల్వర్ట్ పనులను మున్సిపల్ అధికారులు డిఈ హనుమంత్ నాయక్, ఎఈ షాబాద్‌లు స్థానిక కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

# ఘనంగా జరిగిన భగవతి ఆర్విన్‌ట్రీ స్పోర్ట్స్ మీట్

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ సీ.ప్రతాప్






**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సరానికి గాను గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో భాగంగా స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కరీంనగర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సి.ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి, ముఖ్యఅతిథి సి.ప్రతాప్ దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు స్పోర్ట్స్ ఎక్విప్ మెంట్స్‌తో తమ తమ నృత్య ప్రదర్శనలతో ఆహుతులను అలరింపజేశారు. గేమ్స్‌ను గురించి ప్రోత్సహం అందిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా చక్కగా వివరించారు. అనంతరం టార్చ్‌ను వెలిగిస్తూ విద్యార్థులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు నిర్వహించిన టార్చ్ రన్ కార్యక్రమం ఎంతో ఆకట్టుకుంది. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం, ముఖ్యఅతిథి సమక్షంలో జెండా ఊపి ఆరంభించగా విద్యార్థులు చప్పట్లతో మైదానం మార్మోగిపోయింది. ముఖ్య అతిథి సి.ప్రతాప్ మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి జీవితంలో స్పోర్ట్స్ అన్నవి చాలా ముఖ్యమని, స్పోర్ట్స్ కారణంగానే ఈరోజు తాను అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీసుగా ఉన్నానని తెలియజేశారు. పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ.. విద్యార్థులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు తమ అభినందనలు అందజేస్తూ విద్యార్థులు ఫిట్‌గా ఉండాలంటే ఆటలెంతో ముఖ్యమని తెలియజేశారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల
## విద్యార్థినికి రిజర్వు బ్యాంకులో ఉద్యోగం




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలకి చెందిన పూర్వ విద్యార్థిని ముత్యాల మాధురికి రిజర్వు బ్యాంక్‌లో ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపిక అయ్యారని కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో తల్లిదండ్రులు లేని మాధురికి తమకాలేజీ యాజమాన్యం, అధ్యాపక బృందం చేయూతనిచ్చిందని, తన ఉద్యోగ అవకాశాల సాధనకి తోడ్పాటునందించామని, విద్యార్థినుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేలా శిక్షణా నైపుణ్యాల కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, అధ్యాపకులు, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## పంచాయితీ భవన ప్రారంభాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు.. ఆగిన ప్రారంభోత్సవం

- కాంగ్రెస్ తీరుపై కౌశిక్‌రెడ్డి అసహనం





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో గడిచిన 5సంవత్సరాల కాలంలో అనేక గ్రామాలలో నూతన పంచాయితీ భవనాల నిర్మాణం చేపట్టడం జరిగింది. వాటి నిర్మాణాలు పూర్తయి, రంగులు వేసుకునే సమయానికి అసెంబ్లీ ఎన్నికలు రావడంతో.. ఎన్నికల కోడ్‌తో ఆగిపోయిన పంచాయితీ భవనాల ప్రారంభోత్సవాలు, ఇప్పుడు ఈనెల 31వ తేదితో రాష్ట్రవ్యాప్త సర్పంచ్‌ల కాలపరిమితి ముగుస్తుండడంతో అనేక గ్రామాలలో పంచాయితీ భవనాల ప్రారంభోత్సవాలకు ఆయా గ్రామపంచాయితీలలో శ్రీకారం చుట్టారు. సర్కార్ సొమ్ము ఏనాటికన్న రాకపోతుందా... ఇంత కాలం సర్పంచ్‌గిరి చేసి, భవన ప్రారంభోత్సవ శిలఫలకంపై కనీస తమ పేర్లు ఉండాలన్న తపనతో సర్పంచులు రానున్న వారం రోజులలో ప్రారంభోత్సవాల కోసం తహతహలాడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం కమలాపూర్ మండలం కన్నూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయితీ భవనాన్ని ప్రారంభించేందుకు హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, మండల ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, జెడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్‌లు కన్నూర్ గ్రామానికి వెళ్లగా, ప్రారంభోత్సవం జరగకుండా పంచాయితీరాజ్, రెవెన్యూ, పోలీస్ శాఖ సిబ్బంది, కాంగ్రెస్ నేతలు ప్రారంభోత్సవాన్ని అడ్డుకోవడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్తత వాతవారణం చోటు చేసుకుంది. గ్రామపంచాయితీ శిలపలకంపై జిల్లా ఇంచార్జి మంత్రి పేరు లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు అభ్యంతరం తెలుపగా, ప్రభుత్వం నుండి ప్రారంభోత్సవాలు జరపడానికి ఆధేశాలు వచ్చిన తర్వాతే ప్రారంభోత్సవాలు చేయాలని అధికారులు విజ్ఞప్తి చేసారు. వారి విజ్ఞప్తిని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అంగీకరించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు రాజకీయంగా రగడ చేయడంపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అసహనం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాలలో కార్యలయాలు నిర్మించాలని ప్రభుత్వం అనుమతులు ఇచ్చి, నిధులు మంజూరు చేసారని, ఈనెల 31న సర్పంచ్‌ల పదవికాలం ముగుస్తుండడంతో వారి హాయాంలలో కార్యాలయాలు ప్రారంభించాలన్న ఉద్దేశంతో ప్రారంభోత్సవ కార్యక్రమాలు మొదలుపెట్టడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే జిల్లా మంత్రులతో మాట్లాడుదామని చూసినప్పటికి వారు స్పందించకపోవడంతో సమయం ముగుస్తుందని, ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యామన్నారు. ఈ విషయంపై పంచాయితీరాజ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు ప్రభుత్వంతో మాట్లాడి, ఈ నెల 24వ తేది లోపే ప్రారంభోత్సవ తేదిలను ప్రకటించాలని కౌశిక్‌రెడ్డి సూచించారు. ప్రారంభోత్సవ తేదిలు 30తేదిలోపే ఉండాలన్నారు. ఒకవేళ పారంత్సోవానికి ఈనెల 24వ తేదిలోపు ప్రభుత్వం నుండి స్పష్టత రాకుంటే ఎవరు అడ్డుకున్న హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తానే స్వయంగా ప్రారంభోత్సవాలు చేస్తానని కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. అభివృద్ధి అనేది ఆ గ్రామాలలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సంబంధించినదని, వారి మనోభావాలను గౌరవించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. కమాలపూర్ మండలంలోని అన్ని గ్రామాల చివరి ఆయకట్టు భూములకు నీళ్లు అందించాలని 22ఎ, 22బి డిబిఎంల ద్వారా నీళ్లు వస్తుంటాయని, వెంటనే షట్టర్ ఎత్తి అందించాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్నూర్ గ్రామ సర్పంచ్ రామారావు, ఎంపిటిసి భాస్కర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ సంపత్‌రావు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తక్కల్లపల్లి సత్యానారయణరావు, నాయినేని తిరుపతిరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు నవీన్, ఇంద్రాసేనారెడ్డి, దుర్వేష్, దిలీప్, శ్రావణ్‌కుమార్, అఖిల్, మాట్ల రాజ్‌కుమార్, అశోక్, ప్రశాంత్, మజ్జులతో పాటు పలు గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

## టెట్ సమస్యను సత్వరమే పరిష్కరించి బదిలీలు,పదోన్నతులు చేపట్టాలి

టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య డిమాండ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టెట్ సమస్యను సత్వరమే పరిష్కరించి బదిలీలు,పదోన్నతులు చేపట్టాలని ఆ సంఘ సభ్యత్వంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో పర్యటించి ఆయా పాఠశాలల్లో మాట్లాడారు. విద్యారంగ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం మన సమస్యల పరిష్కారం కోసం ముందుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పదోన్నతులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి.ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలని,పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్స్ సమీక్షించాలని,ఉపాద్యాయుల బదిలీలు,పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని,పిఆర్సీ,డిఎ ఆరియర్స్ మంజూరు చేయాలని పదోన్నతులు చేపట్టాలని,5 శాతం ఐఆర్‌ను రివైస్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను కోరుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్‌సుంధర్,ఉపాద్యాక్షులు డాక్టర్ శ్రీనివాస్,కోశాధికారి మానుపాటి బన్న,కార్యదర్శి ఆగమయ్య,పివి.ప్రసాద్,మండల అధ్యక్షుడు బాల్ల సత్యనారాయణ,ఎనుగుందుల గోపి,రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ ను సందర్శించిన ఎంపి బండి సంజయ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలను శుక్రవారం కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ సందర్శించారు. విద్యార్థులతో మన సంస్కృతి సాంప్రదాయాల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్, ఉపాధ్యక్షులుగా గుండా తిరుపతయ్య, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్, సభ్యులు దొంతుల రాజ్ కుమార్, గర్రెపల్లి నిరూపారాణి, సందిరి సారంగపాణి, బుర్ర శివయ్య, విద్యారణ్య ఆవాస విద్యాలయం, ప్రధానాచార్యులు సుధాకర్ రావు, పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు

- కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌కు ఎంపిక

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన విద్యార్థులు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌కు ఎంపిక అయ్యారు.ఈనెల 20,21 తేదిలలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే పోటీలలో 6వ తరగతికి చెందిన సహస్ర,5వ తరగతికి చెందిన విష్ణువర్ధిని,అర్వా ఫిర్దోస్ పాల్గొంటారని పాఠశాల డైరెక్టర్ బియ్యల హరి చరణ్‌రావు అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనిక రావు, అజిత, రజిత, పి ఈటిలు ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతు కుటుంబానికి రైతు భీమా ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే



**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన ఏనుగందుల గంగారం అనే రైతు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. అంతేకాకుండా సదరు రైతు పేరిట భీమా ఉన్నందున 5 లక్షల విలువ చేసే రైతు భీమా ప్రొసీడింగ్ ప్రతిని కూడా ఈ సందర్భంగా అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్యాల తహశీల్దార్ మునిందర్ వ్యవసాయ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటిసి దారం ఆదిరెడ్డి, నాయకులు గంగాధర్, కట్కూరి తిరుపతి, వలి, బత్తిని శ్రీనివాస్, ముత్యపు శంకర్, నేరెళ్ళ సతీష్ రెడ్డి, మిలిటరీ శ్రీను, కనకుంట్ల జలం, కృష్ణారెడ్డి, ముద్దం శ్రీను, మర్రి లక్ష్మణ్, మోహన్, అంజి, నక్క అనిల్, కిషన్ రెడ్డి, ఇమామ్, రామాంజనేయులు, హరినాథ్ పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్యనారాయణ రావును అభినందించిన నాయకులు



**మల్యాల, ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన పైడిపల్లి సత్యనారాయణ రావుని శుక్రవారం మల్యాల మండల బిజెపి నాయకులు కలిసి బొకేలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగిరేణి, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, మండల అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, బండారి రాజు, గవాస్కర్ పాల్గొన్నారు.

## 4లైన్ల రోడ్డు భూ సేకరణలో అభ్యంతరాల స్వీకరణ



**మల్యాల, ప్రభాత వార్త:**

జాతీయ రహదారి 563 నిర్మాణ పనుల్లో భాగంగా 4 లైన్ల రోడ్డు ఏర్పాటుకు మల్యాల మండలంలోని 4 గ్రామాలకు చెందిన భూ నిర్వాసితుల నుండి శుక్రవారం జగిత్యాల ఆర్డివో నరసింహమూర్తి ఆధ్వర్యంలో అభ్యంతరాల స్వీకరణకు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని ముత్యంపేట, రాజారం, నూకపల్లి, పోతారంకు చెందిన పలువురు రైతు వేదికలో ఏర్పాటు చేసిన విచారణకు హాజరై తమ అభ్యంతరాలతో పాటు భూ సేకరణలో నష్టపోతున్న భూ వివరాలకు సంబంధించిన పలు డాక్యుమెంట్లతో ఆర్డివో నరసింహమూర్తిని కలిసి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మల్యాల తహశీల్దార్ మునిందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణకు 20,21 ప్రత్యేక శిబిరాలు

**- తహసీల్దార్ కనకయ్య**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో నూతనంగా పేరు నమోదు చేసుకొనుటకు,ఓటర్ జాబితాలో సవరణలు చేసుకొనుటకు మండల పరిధిలో ఈ నెల 20,21 తేదిలోప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్లుగా తహసీల్దార్ కనకయ్య తెలిపారు. 18 సంవత్సరాలు వయస్సు నిండేందుకు జనవరి01.2024 తేదిని అర్హత తేదిగా నిర్దారించటం జరిగింది అన్నారు.,ఈ నెల 20,21 తేదిలలో మండలం కేంద్రంతో పాటుగా ఆయా గ్రామాల్లో బూత్ స్దాయి అదికారులతో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.బూతు స్దాయి అదికారుల వద్ద దరఖాస్తూ ఫాం,6,7,8 అందుబాటులో ఉంటాయని,18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు తమ వివరాలను ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని,అలాగే ఓటర్ జాబితాలో పేరు,చిరునామా,అడ్రస్,శాసన సభ నియోజక వర్గం లోని పోలింగ్ కేంద్రం నుండి మరోక పోలింగ్ కేంద్రానికి మార్చుకొనుటకు దరఖాస్తూ చేసుకోవచ్చని తెలిపారు.

## మహాలక్ష్మి అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించిన పారిశుద్ధ్య కార్మికులు

**-వనభోజనంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్**



**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మున్సిపాలిటి పారిశుద్ధ్య కార్మికులు మహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం ఘనంగా మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు బోనాలతో వెళ్ళి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ మేరకు వనభోజనాలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్‌లు హాజరై వనభోజనం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయ వల్ల మున్సిపల్ కార్మికులు అన్ని విధాల సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కిషోర్, అంగడి పురుషోత్తం, ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 22వ, 23వ వార్డులలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని 22వ,23వ వార్డులలోని ఎసా స్రెస్పి గార్డెన్, బ్రహ్మం గారి ఆలయం దగ్గర కేం ద్ర ప్రభుత్వ పథకమైన వికాసిత్ భారత్ సంకల్ప యాత్రను మున్సిపల్ ఆధికారులు శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు, అయుష్మాన్ భారత్, పిఎం విశ్వకర్మ యోజన, ముద్ర లోన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఉజ్వల కాంగ్రెస్ సిలిండర్, కిసాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి రూ.6వేల చొప్పున కేం ద్ర ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క పథకాన్ని నిరుపేదలకు అందించాలని ప్రధాని మోడీ ఆశయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బి బ్యాంక్ ఆఫీసర్స్, హెల్త్ డిపార్ట్‌మెంట్, అంగన్‌వాడీలు, బిజెపి నాయకులు చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు శ్రీకాంత్, లింగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి

**-ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

విద్యుత్ సమస్యలపై సంబంధితాధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మెట్‌పల్లి డివిజన్ విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో, పట్టణాలలో ఇళ్ళ వద్ద పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే గుడ్‌మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో ప్రతిరోజు ఉదయం గ్రామ, వార్డు సందర్శనలో ఎక్కువగా విద్యుత్ సమస్యలు వస్తున్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వాటి స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఉంచాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తమ గ్రామాల్లో, పట్టణాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను విదు య్త్ శాఖ అధికారులకు వివరించగా ఎమ్మెల్యే ఆ పనులను వెంటనే పూర్తి చేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ తిరుపతి, ఎడిఇ మనోహర్, ఎంపిపి మారు సాయిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్, ఎంపిడిఓ బీమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా కలిసి అభివృద్ధి చేస్తాము

**- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే**

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు ఎన్నికల వరకే రాజకీయాలని అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా కలిసి పనిచేస్తామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్‌రావు,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలం ముప్పిరితోట,లోకపేట గ్రామాల్లో 25 లక్షల డిఎంఎల్‌టి నిధులతో చేపట్టనున్న జనరల్ కమ్యూనిటీ హాల్ ఓపెన్ షేడ్‌కు భూమి పూజ చేశారు. ఆరు లక్షల గ్రామపంచాయతీ నిధులతో చేపట్టన్నున్న సీసీ రోడ్డు ప్రారంభం ఎస్‌డిఎఫ్ డిఎంఎల్ టి 16 లక్షల 75 వేల నిధులతో నూతనంగా నిర్మించిన మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించారు. లోకపేట గ్రామంలో ఐదు లక్షల



ఎస్‌డిఎఫ్ నిధులతో నిర్మించనున్న బోయ వాల్మీకి భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేయవలసి ఉందని అభివృద్ధిలో ఎమ్మెల్సీ సహకారంతో ప్ర ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య,సర్పంచులు పెద్దోళ్ల ఐలయ్యయాదవ్, దేవరనేని ప్రభావతి,ఎంపిటిసి ఎల్లవ్వ, సుల్తాన్‌పూర్ సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎలిగేడు ఉపసర్పంచ్ కె.వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, ముప్పిరితోట మాజీ సర్పంచ్ దేవరాజు, ముత్యం శంకరయ్య,శ్రీనివాస్, లాలయ్య, రాజయ్య, పరుశరాములుగౌడ్, సంతోష్‌రావు, రంగు శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్‌రావు,అమ్ముల శ్రీనివాస్,లోకపేట మాజీ సర్పంచి ప్రసాదరావు,తిరుపతిగౌడ్,అమ్ముల బూర్ల సత్యనారాయణ లతో పాటు అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు,బోయ వాల్మీకి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్,దీవరనేని వేణుమాధవరావు పాల్గొన్నారు.

# రెండు రోజులపాటు ప్రత్యేక ఓటరు నమోదు

ముత్తారం, ప్రభాతవార్త.



18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకోని వారి కోసం నేడు, రేపు రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ముత్తారం తహశీల్దార్ బి.రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాల్లో మండలంలోని 25 పోలింగ్ కేంద్రాల్లో ఈ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని, 01, జనవరి, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండినన వారు ఫారం 6 ద్వారా, సవరణ కోసం ఫారం 8 ద్వారా, తొలగింపున కోసం ఫారం 7 ద్వారా దరఖాస్తులు నింపి, సంబంధిత బిఎల్ఓలకు అందజేయాలని, ఓటర్లు ఒకే చోట తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో ఓటు కలిగి ఉంటే ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని, ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు అయినట్లయితే మీరు నివసించే చిరునామా నుంచి మీ ఓటును తొలగించడానికి ఫారం 7ఉపయోగించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలో ఓటరు జాబితాలో పేరు, అలాగే ఉంచుకోవచ్చని పేర్కొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి

ముత్తారం, ప్రభాతవార్త.



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉండగా, ఒక రేషన్ షాపు నిర్వహకుడు సరిగ్గా నిర్వహించడం లేదని గతంలో అతన్ని ప్రభుత్వం సస్పెండ్ చేసిందని, అయితే ఒకే రేషన్ షాపు ద్వారా సరుకులు పంపిణీ చేయడంతో ప్రజలకు పూర్తి స్థాయిలో సరుకులు అందక ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని, దీనిపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా, జెసితో మాట్లాడారని, మంత్రి ఆదేశాలతో తాను జెసిని కలిసి సమస్యను వివరించానని తెలిపారు. సమస్య పరిష్కారం అవుతుందని ఈ సందర్భంగా గ్రామ ప్రజల పక్షాన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మత్తు పదార్థాలపై అవగాహన



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని కనుకుల గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతిక సారథి కళా బృందంచే మత్తు పదార్థాలపై, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిక సారథి కళా బృందం తమ ఆట పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గుండ్ల స్నేహలత, బుర్ర శంకర్, దయ నర్సింగ్, ఢిల్లీ వెంకటస్వామి, సానకొండ రవీందర్, సరిత, స్పందన, స్వప్న, ఉప్పు స్పందన తదితరులున్నారు.

# రిటైర్డు కార్మికులు లాభాల వాటా వారి ఖాతాలలో జమ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఐఎన్‌టియుసి సింగరేణి యాజమాన్యంపై తెచ్చిన ఒత్తిడి ఫలితంగా సింగరేణి రిటైర్డు కార్మికులకు వారికి రావాల్సిన లాభాల వాటా వారి ఖాతాలలో జమా అయ్యిందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా పిఎల్ఆర్ బోనస్ ఈ నెల 21వ తేదీన, ఏరియల్స్ ఫిబ్రవరి 6వ తేదీన వారి ఖాతాలలో జమా అవుతుందని, కార్మికులు గమనించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామ ఎంపిటిసి నలువాల రేణుక జలంధర్ రెడ్డి జడ్పిటిసి మంజుల లింగారెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గ నాయకులు కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు చీర్లవంచ, రామన్నపల్లె, రాళ్లపేట గ్రామాల యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి కేకే మహేందర్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గడ్డం నర్సయ్య, వైద్య శివ ప్రసాద్, ఎంపిటిసి రాము, సూర దేవరాజు, మందాటి తిరుపతి యాదవ్, కటకం రాజు, గుగ్గిళ్ల శ్రీకాంత్, బలరాం గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాలన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యాక్స్ డైరెక్టర్లు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలక వర్గ సభ్యులకు సంఘంలో కార్పొరేట్ పాలనపై కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కార్యాలయంలో టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అధ్యక్షతన అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్పొరేట్ పాలన అవగాహన శిక్షణ కార్యక్రమానికి తంగళ్ళపల్లి మండల ఫ్యాక్స్ డైరెక్టర్లు బండి దేవేందర్ యాదవ్, అబ్బాడి అనిల్ రెడ్డిలు హాజరయ్యారు.

# ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నేతలు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో ఎడమల భూపాల్ రెడ్డి, కటకం రాజశేఖర్, సత్తు శ్రీనివాస్, మందాటి తిరుపతి యాదవ్, కల్లెపల్లి తిరుపతి రెడ్డి, గానాది కిషన్, ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కందుకూరి బాలరాము, మాధవ రెడ్డి, వాసాల వెంకట్ రాం రెడ్డి తదితరులున్నారు.

# చందుర్తి ఎస్ఐగా వెంకటేశ్వర్లు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి ఎస్ఐగా వి.వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన అశోక్ రుద్రంగికి బదిలీ కాగా, ఆయన స్థానంలో తంగళ్ళపల్లి ఎస్ఐగా పని చేస్తున్న వెంకటేశ్వర్లును చందుర్తికి బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఉత్తర్వులు జారీ చేయగా, శుక్రవారం చందుర్తి పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చందుర్తి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణే తమ ధ్యేయమని అన్నారు.

పెద్దపల్లి వార్త

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

సంక్రాంతి పండుగ సందర్భంగా గండి లచ్చపేట గ్రామంలో వైస్ ఎంపిపి జంగిటి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిస్తాయని పేర్కొన్నారు. స్నేహపూరిత వాతావరణంలో క్రికెట్‌ను ఆస్వాదించి, క్రీడా స్ఫూర్తిని చాటాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జంగిటి అంజయ్య, ఉప సర్పంచ్ రవి, బల్లెపు సిద్ధన్న, ఆత్మకూరి చంటి యాదవ్, సాయి రావ్, దేవుని రమేష్, శంకర్, జలంధర్, శ్రీశైలం, కిషన్, శ్రీనివాస్, ప్రశాంత్, బాలయ్య, మోహన్, అజయ్, బిక్షపతి, గ్రామస్తులు, తదితరులున్నారు.

# ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ రెడ్డి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల నూతన ఎస్ఐగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే మండల ప్రజలు నేరుగా స్టేషన్‌కు రావాలని అన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఘనంగా సన్మానం



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడిగా మూడోసారి నియామకమైన ప్రతాప రామకృష్ణను బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి, పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మూడోసారి అధ్యక్షుడిగా నియామకమైన ప్రతాప రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు శ్రీధర్ రావు, బిజెవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు, బిజెపి నేతలు సురువు వెంకట్, మంచికట్ల ప్రసాద్, కాశీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతి, యువకులకు లైసెన్స్ మేళా

రుద్రంగి ప్రభాతవార్త :

మండల పరిధిలోని గ్రామీణ యువతి, యువకులు డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేనివారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ అశోక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ గ్రామీణ యువతి, యువకులు డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేనివారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్‌లైన్ రుసుముతో లైసెన్స్‌మేళా, ఇన్సూరెన్స్ ఏర్పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని ఆసక్తి గల 18 సంవత్సరాల యువతి, యువకులు ఈ నెల 26వ తేది సాయంత్రం లోపు( మెమో, ఆధార్, రెసిడెన్స్)లతో మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పేరు నమోదు చేసుకోవాలన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
కాల్వశ్రీరాంపూర్ మండలంలో పెగడపల్లి గ్రామానికి చెందిన సిరిసేటి రాజల్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణారావు,ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావులు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులు రవీందర్,చందు,సతీష్,పద్మలను పరామర్శించారు. వెంట జడ్పిటిసి తిరుపతిరెడ్డి,మాజీ జడ్పిటిసి సారయ్యగౌడ్,సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## పుల్లూరి రఘువర్ధన్‌రావు వర్థంతి వేడుకలు



**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున పుల్లూరి రఘువర్ధన్‌రావు పదోవర్ధంతి వేడుకలు నిర్వహించి,అనంతరం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మొగురం రమేష్ మాట్లాడుతూ వారి సేవలు మరవలేనివని మన వడ్కాపూర్ గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎర్రోళ్ల రాములు,కొత్త రవీందర్,కంకణాల జ్యోతిబసు,గుమ్మడి లక్ష్మణ్,కోరేపు సంపత్,తువ్వ కనకయ్య,తువ్వ లింగయ్య, వేల్పుల గట్టయ్య, మొగురం నరేష్,ఎండి అతిక్ పాషా,పడాల తిరుపతి,కన్నం రాజేష్,కన్నం రాంనారాయణ,రేశవేని ఐలక్క,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోరుట్లలో పాస్‌పోర్ట్ ఏజెంట్ల ఇండ్లలో సీఐడీ సోదాలు

### అదుపులో ముగ్గురు నకిలీ పాస్‌పోర్టు తయారీ ఏజెంట్లు

**కోరుట్ల, ప్రభాతవార్త**
పట్టణంలోని పలువురు పాసుపోర్ట్ ఏజెంట్ల ఇండ్లలో హైదరాబాద్ సీఐడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు పాసుపోర్ట్ ఏజెంట్లలో ఇండ్లలో తనిఖీలు నిర్వహించి పలు నకిలీ పాసుపోర్ట్‌లు, మార్ఫింగ్‌కు సంబంధించిన పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ డాక్యుమెంట్ల క్రియేట్ చేసి వీసాలపై విదేశాలకు పంపిస్తున్న సమాచారం మేరకు 4టీంలు పాస్‌పోర్టు ఏజెంట్లు ఖంరోద్దీన్, అశోక్‌రావు, చాంద్‌పాషాల ఇండ్లలో తెల్లవారు జామున 3గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో పాస్‌పోర్టు తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన పరికరాలు, పాసుపోర్ట్సులతో పాటూ కొంత నగదు స్వాధీనంతో పాటూ ముగ్గురు వ్యక్తులను సైతం అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ తనిఖీల్లో 4గురు డీఎస్పీలు నందిరాం, వెంకటేశ్వర్లు, సంపత్, రవీందర్, 10మంది సీఐలు, సుమారు 8మంది ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరికి చూపులు ప్రసాదించిన నేత్రదాత రాజేశం

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండల కేంద్ర నివాసి మాజీ ఉప సర్పంచ్ క్యాతం రాజేశం మృతి చెందగా ఆయన నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చునని సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. అందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా ఎల్‌విపి కరీంనగర్ ఐ బ్యాంక్ టెక్నిషియన్ గాజుల సతీష్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపారు. కుటుంబం దు:ఖంలో ఉండి కూడా మరో ఇద్దరి అంధులకు వెలుగులు ప్రసాదించుటకు ముందుకు వచ్చిన కుమారులు, కోడండ్లు, వెంకటేశ్వర్లు విజయ లక్ష్మి, శ్రీనివాస్ పద్మ, కృష్ణమూర్తి అనసూర్య, సత్యనారాయణ స్వప్నలకు మరియు ప్రోత్సాహించిన భారత్ గ్యాస్ సత్యనారాయణ, భువనగరి రాజులకు సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రమేష్, పృథ్వీరాజ్, వాసు, సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, సంతోష్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి బేణి గోపాల్, త్రివేది అభినందనలు తెలిపారు.

## రక్తదాన శిబిరం కి ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం ముత్యంపేటలో ఈనెల 23న నేతాజీ జయంతి సందర్భంగా నిర్వహించే మెగా రక్తదాన శిబిరంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకావాల్సిందిగా కోరుతూ శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను స్థానిక కాంగ్రెస్ నాయకులు, నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు కలిసి రక్తదాన శిబిరం ఆహ్వాన పత్రికను అందజేశారు.

## పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి : హరి అశోక్‌కుమార్

**కోరుట్ల, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను నుండి మినహాయించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు చేయాలని కోరుతూ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండల శాఖల పెన్షనర్స్ అసోసియేషన్‌ల ప్రతినిధులు కోరుట్ల డివిజన్ ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో సమావేశమై ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు పోస్ట్ కార్డుపై వినతులు రాసి ఆ కార్డులను ప్రదర్శిస్తూ ఆదాయపు పన్ను నుండి మినహాయించాలని ప్రధానమంత్రిని కోరుతూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం, హన్మంత్‌రెడ్డి, యాకూబ్, పబ్బా శివానందం, గండేటి రాజ్‌మోహన్, లక్ష్మీనారాయణ, సైపొద్దీన్, చిలుక గంగారాం, స్వామి, లక్ష్మీకాంతం, ముల్కయ్య, రాజయ్య, గోపాల్‌ర్ఘు, శ్రీరాములు, సాదిక్ అలీ, నారాయణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
జీవో 317 వలన స్థానికత కోల్పోయిన న్యాయం చేయాలంటూ జీవో బాధితుల పక్షాన శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే వినతి పత్రం ఎల్ సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికతను కోల్పోయి కుటుంబాలకు వృద్ధ తల్లిదండ్రులకు దూరంగా,పుట్టుకతో కానీ చదువుతో కానీ సంబంధంలేని జిల్లాలో పనిచేస్తున్నాం. 3117 అనే ప్రభుత్వం జీవో రేపిన దుమారానికి మాలో కొంతమంది ఆత్మహత్య కూడా చేసుకొని శాశ్వతంగా దూరమయ్యారని జీవో 317 బాధితులు తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు తమను స్వంత జిల్లాకు పంపేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలనీ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత క్యాడర్ స్త్రైంత్ విభజన కొరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచేసిన తరువాత చాలా నెలలు కాలయాపన చేసి చివరి నిమిషంలో ఉపాధ్యాయ సంఘాలను కూడా సంప్రదించకుండా విధివిధానాలను రూపొందించకుండా ప్రెసిడెన్సీయల్ ఆర్డర్‌ను సాకుగా చూపి ఉపాధ్యాయ సంఘాలు వారిస్తున్న వినకుండా ఏకపక్షంగా ఆగమేఘాలమీద జీవో 317 ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగులను విచక్షణ రహితంగా గత ప్రభుత్వం 2021 వ సంవత్సరం డిసెంబర్ నెలలో బదిలీ చేసింది గత ప్రభుత్వం. ఈ చర్య ద్వారా వేలాది మంది ఉద్యోగ ఉపాధ్యాయులు తమ స్వంత జిల్లాలు వదిలి సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చింది. ఆ కారణం చేత మనోవేదనకు గురైన చాలా మంది ఆత్మహత్యకు కూడా పాల్పడినారు. కాబట్టి తమకు జీవో 317 వలన జరిగిన నష్టాన్ని తిరిగి స్వంత జిల్లాలకు పంపి న్యాయం చేయాలనీ కోరారు.విజ్ఞాపన పత్రం అందించినన వారిలో,వహీదాబీ,కొత్త లీలా,ఇ కోటిరెడ్డి,చంద్రమోహన్,లాలు నాయక్,డి.సాగర్ ఉన్నారు.

## పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి పనులలో కలిసి పనిచేస్తాం

**కాల్వశ్రీఆరంపూర్,ప్రభాతవార్త :**
పెద్దపల్లి నియోజకవర్గ పనులలో కలిసి పనులు చేస్తామని ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు అన్నారు.కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27 లక్షలతో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాల నిర్మించిన పలు అభివృద్ధి పనులను,ఆరెపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శాసనమండలి సభ్యులు తానపర్తి భానుప్రసాద్‌రావుతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ అభివృద్ధి అనంతరం ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుతో కలిసి కలిసి కట్టుగా పనిచేసి అభివృద్ధిలో భాగస్వాములమవుతామని హామీ ఇచ్చారు.ఓదెల, కాల్వశ్రీ రాంపూర్ మండలాలకు తాగునీటికి,సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం మరింత నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్‌లు ఆరెల్లి సుజాత రమేష్,దేవేందర్రావు,ఆయా గ్రామ సర్పంచులు,ఎంపిటిసిలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెలలు గడుస్తున్న నత్తనడకన డ్రైనేజీ నిర్మాణ పనులు

– సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు

– స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమంలో కౌన్సెలర్ బొంకూరి భాగ్యలక్ష్మి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని 8వ వార్డు కౌన్సెలర్, సేవా రత్న అవార్డు గ్రహీత బొంకూరి భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి పురపాలక సంఘం పరిధిలోని 8వ వార్డు పరిధిలో కౌన్సిలర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం రోజున స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విషయం మనందరికీ తెలిసిన విషయమే. అందులో భాగంగానే శుక్రవారం 8వ వార్డు పరిధిలోని విద్యా నగర్ 3వ వీధిలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించి, కచ్చా కాలువను ఏర్పాటు చేసి, మురుగు నీరు నిల్వ లేకుండా చేసి, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించి క్లోరినేషన్ పనులను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కౌన్సెలర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మేము గెలిచిన నాటి నుంచి నేటి వరకు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం నిర్వహించే పారిశుద్ధ్య కార్యక్రమాలే కాకుండా ప్రతి శుక్రవారం రోజు వార్డు పరిధిలోని ఒక్కో ఏరియాను ఎంచుకొని స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించి క్లోరినేషన్ పనులను నిర్వహించడమే కాకుండా మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని ప్రజలకు చేరవయ్యే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. కానీ వార్డు అభివృద్ధి పనుల కొరకు రావాల్సిన నిధులు తీర్మాణం చేయించుకోవడం ఒక ఎత్తైతే ఆ పనులను పూర్తి చేయించడం ఒకక ఎత్తు అవుతుంది. ఎన్నిసారుల సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని పోయిన కూడా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారుల మధ్యన అవగాహన లోపం ఉన్నందున ఆ పనులు పూర్తి కావడం లేదు. పై సమస్యలను తొలగించాలని ఎన్నో సార్లు కమిషనర్, చైర్ పర్సన్ దృష్టికి తీసుకుపోయిన ఎలాంటి ఫలితం లేకపోవడం వల్లనే 3వ వీధిలో డ్రైనేజీ పనులు కార్యరూపం దాల్చ లేదు. ఇంకా మదీనా మజీద్ ఏరియాలో డ్రైనేజీ పనులు కూడా కార్యరూపం దాల్చలేదు. ఇంకా కరెంట్ స్తంబాల ఏర్పాటు, మిషన్ భగీరథ పనులు పూర్తి కాకపోవడంతో వార్డు ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుంటి సాకులతో కాలయాపన చేయకుండా వార్డు కొరకు మంజూరు అయిన పనులను పూర్తి చేయించి, వార్డు ప్రజలు స్వచ్ఛమైన వాతావరణంలో జీవించే విధంగా చూడాలని బొంకూరి భాగ్యలక్ష్మి కోరారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సంపత్, అల్కా జావాన్, కనుకుంట్ల కర్ణాకర్, సిబ్బంది ఆసంపల్లి ఎల్లమ్మ, దేవెట్ల రాజులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన రాజనర్సయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఇరికిల్ల రాజనర్సయ్య నియమితులయ్యారు. తన నియమకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర నాయకులకు, నియోజక వర్గ ఇన్‌ఛార్జిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో బీఎస్పీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గొట్టే రాజు, మొలుమూరి చంద్రశేకర్, తోట వెంకటేష్ తదితరులున్నారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలి

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ నిధులు 20లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శుక్రవారం రాత్రి జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పల్లె సీమలే పట్టుకొమ్మలన్నారు. గ్రామాలను అభివృద్ధి బాటలో నిలపాలని మాజీ ప్రధాన రాజీవ్ గాంధీ ఢిల్లీ నుంచి గల్లీ వరకు అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. తాను కూడా 1995లో జడ్పిటిసిగా పని చేశానని, అప్పుడు కరువు కాటకాలతో 9 సంవత్సరాలు అనావృష్టి సంభవించిందని అన్నారు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో బోర్లు వేసి మంచినీటి ట్యాంకులను నిర్మించామని గుర్తు చేశారు. ఎన్నికలు ముగిసిన అనంతరం పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌ను సర్పంచ్ దుమ్ము అంజయ్య శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య, జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచ్ దుమ్ము అంజయ్య, ఎంపిటిసి వనజ, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎంపీవో ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి సందీప్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షున్ని కలిసిన వేములవాడ బిజెపి నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షునిగా మూడవసారి నియమితులైన ప్రతాప రామకృష్ణను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్‌తో కలిసి బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షుడు, 20వ వార్డు కౌన్సెలర్ రేగుల సంతోష్ బాబు కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, అభినందనలు తెలిపారు. కలిసిన వారిలో నాయకులు అన్నారం శ్రీనివాస్, గడ్డ మీది శ్రీనివాస్, రాపల్లి శ్రీధర్, సగ్గు రాహుల్, అన్ని మండలాల కార్యకర్తలు, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చట్ట బద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో అన్ని విభాగాలలో పని చేస్తున్న 30వేల మంది కాంట్రాక్టు కార్మికులకు చట్ట బద్ధ హక్కులు, సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఐఎఫ్‌టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2 యైటింక్లయిన్‌కాలనీ పరిధిలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సెక్షన్ కార్యదర్శి జినరాములు అధ్యక్షతన జనరల్ బాడీ గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు వెంటనే అమలు చేయాలని, ఎన్నికల ముందు సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం మెరుగైన వేతనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జి.రాము, ఎస్.వెంకటేష్, దేశాయి నాయక్, రాంబాయి, డి.పద్మ, ఎల్లమ్మ, లలిత, రామగిరి రాజనర్సు, రాజేశ్వరి, శ్రీను, శేఖర్, ఎం.రవి తదితరులున్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రూరల్ మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన అంజయ్య గత కొన్ని రోజుల క్రితం తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో బాధితుడు వేములవాడ రూరల్ పోలీసులను ఆశ్రయించగా, ఫోన్ వివరాలను సేకరించి, సిఇఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేసి, బాధితుడు పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి తిరిగి శుక్రవారం వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఇఐఆర్ పోర్టల్‌లో పోగొట్టుకున్న ఫోన్ యొక్క పూర్తి వివరాలు నమోదు చేసి, పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్‌ను తిరిగి పొందే అవకాశం ఉంటుందని అన్నారు. పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించిన పోలీసులకు ఈ సందర్భంగా బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

– ఎస్ఐ వెంకటేశ్వర్లు



చందుర్తి, ప్రభాతవార్త.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సన్మార్గంలో పయనించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని చందుర్తి ఎస్ఐ వి.వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే సన్మార్గంలో ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, నాయకులు సిరికొండ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్నేహిత ప్రోగ్రాం గుడ్ అండ్ బ్యాడ్ టచ్ పై అవగాహన సదస్సు..




**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించిన స్నేహిత కార్యక్రమం ప్రభావవంతగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా చురుగ్గా అమలవుతున్న ఈ కార్యక్రమం విద్యార్థులకు మంచి, చెడుల గురించి అవగాహన కల్పించడంపై దృష్టి సారించింది. మండల స్థాయి ప్రభుత్వ అధికారులు డాక్టర్ మహోన్నత పటేల్, ఎంఈవో శిరీష, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రోహిణి, డిడబ్ల్యూఓ శివరంజని, పిఎస్ పటేల్, ఏజీ ఏఈవో కరుణ, విఓఏ సావిత్రి, ఎంపిహెచ్ఏ గ్రామ పెద్దలతో సహా విశిష్ట అతిథులు మంచి టచ్, చెడు టచ్ అవగాహన యొక్క ప్రాముఖ్యతపై విలువైన అవగాహణలను పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు బి. వేణుమాధవ్, సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడం, స్వీయ రక్షణ పై కీలకమైన జ్ఞానాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సహకార ప్రయత్నంగా ఉద్దేశించబడిన ఈ స్నేహిత కార్యక్రమం స్వీయరక్షణ ప్రాముఖ్యతపై విద్యార్థుల అవగాహనను పెంచింది. విద్యార్థుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడానికి యుపిఎస్ మాచనపల్లి యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తూ వ్యక్తిగత భద్రతపై ఉన్నతమైన అవగాహనతో ఈ సెషన్ పిల్లలను సన్నద్ధం చేసింది.

# మహిళలు ఆర్ధిక స్వావలంభన సాధించాలి.. నాబార్డ్ డిడిఎం జయప్రకాష్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలని కరీంనగర్ నాబార్డ్ డిడిఎం జయప్రకాష్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నాబార్డ్ వారి సౌజన్యంతో మైక్రో ఎంటర్ ప్రైజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, చిరుధాన్యాలు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై 15 రోజుల నైపుణ్యత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాబార్డ్ డిడిఎం జయప్రకాష్ హాజరై ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను చిరుధాన్యాల ఆవశక్యత మార్కెట్ లో స్వయం ఉపాధి ద్వారా ఏ విధంగా బాండింగ్ చేసుకుంటే ఏ విధంగా అధిక స్వావలంభన జరుగుతుందో తమిళనాడు రాష్ట్రంలో మహిళలు ఏ విధంగా చేస్తున్నారో వివరించి మహిళలను ప్రోత్స హించారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ఎల్లప్పుడు రైతులతో పాటు మహిళలకు ఆర్థిక స్వావలంభన దిశగా సహకారం అందిస్తుందని అన్నారు. ప్రతి మహిళ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, స్వతంత్రంగా ఉండాలని కోరారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఏ ప్రశాంతి, కెడిసిసి బ్యాంక్ మేనేజర్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్‌లు పాల్గొని ఫుడ్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయడానికి కావాల్సిన లోన్లకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట, వీణవంక, హుజురాబాద్, గంగాధర మండలాల మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యను ఫోరం దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం.. విద్యుత్ వినియోగదారుల చైర్‌పర్సన్ తిరుమల్



**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ వేదిక టిఎస్ విద్యుత్ వినియోగదారుల చైర్‌పర్సన్ తిరుమల్ రావు, ముగ్గురు మెంబర్స్ కలిగినటువంటి ఫోరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారుల చైర్‌పర్సన్ తిరుమల్ రావు మాట్లడుతూ మండలంలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను ఈ ఫోరం దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారి సమస్యలను పరిష్కారం చేశారని తెలిపారు. విద్యుత్ వినియోగానికి ఏమైన సమస్యలు వచ్చినప్పుడు విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు పరిష్కరించకపోయినప్పుడు ఫోరం వారి దృష్టికి తగిన ఆధారాలతో రాతపూర్వకంగా తెలియజేస్తే ఫోరం వారు వినియోగదారునికి సమస్య పరిష్కారంతో పాటు సేవా అమలులో జాప్యానికి గాను పరిహార రుసుమును కూడా వినియోగదారునికి చెల్లించేటట్లు చూస్తామన్నారు. ఏ విషయాలు ఉన్నా ఇట్టి ఫోరం దృష్టికి రాతపూర్వకంగా లేదా వాట్సాప్ ద్వారా సమస్యలను తెలియజేసిన వెంటనే సమస్యకు పరిష్కారం ఫోరం సహకరిస్తుందని తెలిపారు. వాట్సాప్ నెంబర్ 9440811299, 8333923840, 9491307004 ల ద్వారా ఫిర్యాదులను వాట్సప్ చేయవచ్చని తెలిపారు. కానీ విద్యుత్ చౌర్యంకు సంబంధించిన సమస్యలు, సాధారణ విద్యుత్ సరఫరా నిలిపివేత వంటి సమస్యలు ఫోరం అంగీకరించదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ స్వామి నాయక్, ఏడి పైడయ్య, వెంకటరమణ, ఏఈలు, సబ్ ఇంజనీర్లు, లైన్‌మెన్లు, పోలీస్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో ప్రవేశానికి ప్రకటన విడుదల.. దరఖాస్తులు చేసుకోండి... ప్రిన్సిపల్

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని ఘన్ముకుల తెలంగాణ మోడల్ స్కూల్ లో 2024 - 25 సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని ప్రిన్సి పల్ డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు సైతం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ దరఖాస్తులను స్థానిక ఇంటర్నెట్, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఓసి విద్యార్థులకు 200, బిసి,ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125 రూపాయలు పరీక్ష ఫీజు ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 7న పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మీ పిల్లలను గురుకులాల్లో చేర్పించండి..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**




తెలంగాణ రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ జనరల్ 2024 - 25 సంవత్సరంకు గాను 4వ తరగతి పూర్తి చేసుకుని 5వ తరగతి ప్రవేశానికి పిల్లలకు ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ.... దరఖాస్తు చేసుకునే విద్యార్థి / విద్యార్థుల వారికి సంబంధించిన ఆధార్, స్టడీ, కుల, నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఒక ఫోటో, 100 రూపాయలతో ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. గురుకులాల్లో చేర్పించి మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించి ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని కోరారు.

# విద్యార్థులు మొబైల్ వాడాకాన్ని తగ్గించాలి -డిఆర్‌డిఓ పిడి శ్రీలత

**చొప్పదండి ప్రభాతవార్త:**




చదువుకున్న విద్యార్థులు మొబైల్ వాడకాన్ని తగ్గిస్తే మంచిదని డిఆర్‌డిఓ పిడి శ్రీలత అన్నారు. ఈ మేరకు మండల పరిదిలోని రుక్మాపూర్ గ్రామంలోని కస్తూరిబా, ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన స్నేహిత కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మంచి స్నేహితుల వలన భవిష్యత్తు ఉంటుందని, చెడు స్నేహల వల్ల మంచి భవిష్యత్తును కొల్పోతామని అన్నారు. మహిళ విద్యార్థులు పలు జాగ్రత్తలను తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. వారు సమాజాన్ని అవగతం చేసుకుని మెదలాలని ఇతరుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై వీరికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోల రమేష్, కస్తూరిబా ఎస్ఓ బార్గవి, గంగాధర ఐసిడిఎస్ ప్రాజేక్టు, ఏసిడిపిఓ సౌందర్య, సూపర్‌వైజర్ రమాదేవి, వ్యవసాయ శాఖ ఎఇఓ రమ్యాజ్యోత్స్న, మెడికల్ ఆఫీసర్ డా. రాజేష్, ఎఎస్సై యూసప్ షరీఫ్, డిఆర్‌డిఏ డిపిఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల పదవి కాలం పొడగించాలంటూ ఎంపిడివోకు వినతి

**గంగాధర,ప్రభాతవార్త.**
గ్రామాలలో పెండింగ్ బిల్లుల అందక నష్టపోయామని ఈనెల 31తో పదవి కాలం ముగుస్తుందని సర్పంచ్‌ల పదవికాలం పొడగించాలంటూ గంగాధర మండలం సర్పంచ్‌ల ఫోరం ఆద్వర్యంలో మండల అభివృద్ధి



అధికారి రాజీవ్ మల్హోత్రకు శుక్రవారం మండల పరిషత్ అబివృద్ధి అధికారి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. కరోనా సమయంలో పూర్తిగా నష్టపోయాని పేర్కొన్నారు.స్వంత డబ్బులు ఖర్చుచేసి అభివృద్ధి చేశామని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామల సర్పంచ్‌లు నవీన్‌రావు, లక్ష్మినారాయణ, మేఘరాజు,దామోదర్,జోగు లక్ష్మిరాజం తదితరులు ఉన్నారు.

# ఆడ్తిదారుల సంఘం నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మార్కెట్ కార్యదర్శి..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట ఆడ్తిదారుల సంఘం నూతన కార్యవర్గాన్ని మార్కెట్ కార్యదర్శి రెడ్యానాయక్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆడ్తిదారుల సంఘం అధ్యక్షులుగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రబెల్లి రాజేశ్వర్ రావుని వారి పాలకవర్గ సభ్యులను జమ్మికుంట మార్కెట్ కార్యదర్శి రెడ్యానాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి రెడ్యానాయక్ నూతనంగా ఎన్నికైన ఆడ్తిదారుల సంఘం కార్యవర్గం పాల్గొన్నారు.



# కట్టప్పల ఏరివేత పై శ్రీనుబాబు నజర్

**- 16 మంది కట్టప్పల జాబితా తయారు**
**- నేడో రేపో చర్యలకు సిద్ధం**

**మంథని - ప్రభాతవార్త:** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటులా ఉంటూ ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీతో చేతులు కలిపి వారి నుండి డబ్బులు తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన కట్టప్పలపైన చర్యలు తసుకోవటానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు దృష్టిసారించారు. మంథని నియోజకవర్గంలోని మానేరు నది అవతలి వైపు ఇవతలి వైపు ఉన్న మండలాల్లో ఎవరెవరు కాంగ్రెస్ పార్టీని నమ్మించి ఎన్నికల్లో ద్రోహం చేశారో వారి వివరాల సేకరణలో శ్రీనుబాబు నిమగ్నమైయ్యాడు. ఈ మేరకు ఆయన రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు కన్న ఎక్కువగా నియోజకవర్గంపైన దృష్టిసారించి ప్రతి మండలంలో తిరుగుతూ తనకు ఉన్న సోర్సు ద్వార కట్టప్పల వివరాలు ఆధారాలతో సేకరిస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి వద్ద రహస్యంగా డబ్బులు తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసేవిధంగా వ్యవహరించిన వారికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని రికార్డులతో సహా శ్రీనుబాబు చేతిలో ఉన్నాయి. ఇదిలా ఉండగా ఇటీవల కాటారంలో పర్యటించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తన వద్ద నమ్మకంగా ఉంటూ తనకు ద్రోహం చేయాలని కొంతమంది కాంగ్రెస్ నాయకులు ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి వద్ద డబ్బులు తీసుకున్నారని వారికి సంబంధించిన వివరాలు తమ వద్ద ఉన్నాయని వారిపైన చర్యలు తీసుకుంటామని బహిరంగంగా చెప్పటంతో కట్టప్పల వ్యవహారం నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. మంత్రి శ్రీదర్‌బాబుకు పక్కా ఆధారాలతో తమ్ముడు శ్రీనుబాబు కట్టప్పల వివరాలు అందించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు అనుభవిస్తున్న వారు కొంత మంది ప్రజాప్రతినిధులు కట్టప్పల జాబితాలో ఉన్నట్లు తెలిసింది. మండల స్థాయిలో. జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కాం గ్రెస్ పార్టీ పదవుల్లో ఉన్నవారు మండల స్థాయి ప్రజాప్రతినిధులు దాదాపు 16మంది పేర్లు శ్రీనుబాబు సేకరించిన కట్టప్పల జాబితాలో ఉన్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా యువనాయకుడు మంత్రి శ్రీదర్‌బాబు సోదరుడు శ్రీనుబాబును కట్టప్పల



గురించి 'ప్రభాతవార్త' అడుగగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో ద్రోహం చేసినవారిని తాము ఎట్టిపరిస్థితిలో వదిలిపెట్టే ప్రసక్తి లేదని పార్టీకి వెన్ను పోటు పొడిచే విధంగా ఎన్నికల సమయంలో పనిచేసిన వారిని తాము గుర్తించామని వారిపైన త్వరలో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు చర్యలు తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు.

# సమాచార హక్కు చట్టం రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఇనుముల

**- రెండు రోజుల పాటు కొనసాగనున్న సెమినార్**

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయిలో రెండు రోజుల పాటు సమాచార హక్కు చట్టం పైన ఆర్‌టిఐ అధికారులు నిర్వహించిన వర్క్‌షాప్ సెమినార్‌లో పెద్దపల్లి జిల్లా నుండి డిసిసి అధికార ప్రతినిధి న్యాయశాస్త్ర పట్టభద్రుడు ఇనుముల సతీష్ పాల్గొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అబివృద్ధి సంస్థలో సమాచార హక్కు చట్టం కింద రాష్ట్రస్థాయిలో రెండు రోజులపాటు నిర్వహించే సెమినార్‌లో మొదటిరోజు ఆయన పాల్గొన్నారు. తొలిరోజు రాష్ట్రస్థాయిలో వివిధ శాఖ అధికారులతో పాటు ఆర్‌టిఐ ఆక్టీవిస్టులు పాల్గొని వివిధ అంశాలపై సెమినార్ నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ముఖ్య కార్యదరి ్శ డైరక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయల్ (ఐఏఎస్) అధికారి సెమినార్‌లో పాల్గొన్న ఆహ్వానితులతో గ్రూప్ పోటో దిగారు.

**సమాచార హక్కు చట్టం సెమినార్‌కు ఇనుముల ఆహ్వానం..:** హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రెండు రోజుల



పాటు నిర ్వహించే సమాచార హక్కు చట్టం వర్క్‌షాప్ సెమినార్‌కు పెద్దపల్లి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి న్యాయశా స్త్ర పట్టభద్రుడు ఇనుముల సతీష్‌కు ఆహ్వానం అందింది. ఈనెల 19, 20 వ తేదీల్లో నిర ్వహించే ఈ సెమినార్‌లో పాల్గొనవలసిందిగా ప్రభుత ్వ ముఖ్య కార్యదర్శి డైరక్టర జనరల్ పంపించిన లేఖలో పేర్కొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధి దిశగా ఆదర్శ పాఠశాలలు కట్టుదిట్టంగా పని చేయాలి



**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - తొలిమెట్టు, ఉన్నతి, 10వ తరగతి పరీక్షలు వంటి అంశాలపై ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షించిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఎంపిక చేసిన ఐదు ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి దిశగా కట్టుదిట్టమైన కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తొలిమెట్టు, ఉన్నతి, 10వ తరగతి పరీక్షలు వంటి అంశాలపై సంబంధిత ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఐదు పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసి, వాటిలో విద్యార్థులు సమగ్రాభివృద్ధి చెందే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆదర్శ పాఠశాలల్లో రన్నింగ్ వాటర్ సౌకర్యం, కిచెన్ గార్డెన్, కిటికిలకు మెష్, ఫ్యాన్, లైట్లు మొదలగు కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్ని పాఠశాలల్లో బాలికలకు తప్పనిసరిగా టాయిలెట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలలకు రెగ్యూలర్‌గా గైర్హాజరయ్యే విద్యార్థులకు ఇంటికి ఉపాధ్యాయులు వెళ్లి కారణాలు తెలుసుకోవాలని, పాఠశాలలకు పిల్లలను పంపేలా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయాలని అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 10వ తరగతి విద్యార్థులు ప్రతీ రోజూ ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని, విద్యార్థుల ఇంటికి ఉదయం, సాయంత్రం ఫోన్ చేసి వారు ఇంటి వద్ద పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# రెండు రోజులు పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నేడు, రేపు రెండు రోజులు పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పెద్దపల్లి రెవెన్యూ డివిజన అధికారి సిహెచ్.మధుమోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం 2024లో భాగంగా జనవరి 20, 21 తేదీలలో రెండు రోజులు పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రెండు రోజుల పాటు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి ప్రజల నుంచి ఓటరు నమోదు కొరకు, సవరణపై దరఖాస్తు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు లేని వారందరూ ఓటరుగా నమోదు కొరకు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆర్డీఓ కోరారు.

## మంథని వార్త

# వార్త కథనానికి స్పందన పింఛన్ పైసలు రికరీ చేసిన అధికారులు

**- రూ.36 వేల 288 నోడల్ అకౌంట్‌లో జమా**
**- నాగారం పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ**
**- ఎంపీడీవో రామకృష్ణ**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** చనిపోయిన వారి బ్యాంక్ ఖాతాలో ఉన్న ఆసరా పథకం డబ్బులను రికరీ చేశామని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. శుక్రవారం 'ఆత్మకు ఆసరా పింఛన్' అనే కథనం వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో డీపీవో రవీందర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. నాగారం గ్రామానికి చెందిన సైండ్ల శాంతమ్మ మృతి చెందినప్పటికి, ఆమె బ్యాంక్ ఖాతాల్లో ఆసరా పథకం కింద పింఛన్ డబ్బులు ప్రతి నెల రూ.2016లు జమా అవుతున్నాయని, అందులో ఉన్న రూ.36 వేల 288లు రికవరీ చేయడం జరిగిందన్నారు. ఆ డబ్బులను నోడల్ అకౌంట్‌లో జమా చేయడం జరిగిందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి అప్సానకు మెమో జారీచేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా కార్యదర్శులకు ప్రతి నెల గ్రామాల్లో చనిపోయిన వారి వివరాలను సేకరించడంతో పాటు పింఛన్‌ల జాబితాల నుంచి తొలగించాలని పక్కా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రామకృష్ణ పేర్కొన్నారు.

## జనవరి 20లోపు గ్రూప్ శిక్షణకు దరఖాస్తు సమర్పించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కోసం జనవరి 20లోపు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్ 1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్ నందు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్‌లో శిక్షణ కోసం డిగ్రీ అర్హత కలిగి ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5లక్షలకు మించరాదని, దరఖాస్తుతోపాటు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ లేటెస్ట్ కుల, ఆదాయ ధ్రువ పత్రాలు, ఆధార్ కార్డు, ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 0878-2268686లో, బిసి స్టడీ సర్కిల్ నూతన భవనం, కరీంనగర్ కార్యాలయం ఆఫీసు వేళల్లో సంప్రదించాలని కరీంనగర్ స్టడీ సర్కిల్ సంచాలకులు ఆ ప్రకటనలో కోరారు.

## 24 వరకు జాతీయ బాలికల వారోత్సవాల నిర్వహణ

**- జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాఓల జనవరి 19 నుంచి జనవరి 24 వరకు జాతీయ బాలికల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 24 వరకు జాతీయ బాలికల వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ సమన్వయంతో జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాలలు, గురుకుల బాలికల విద్యాలయాలు, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల్లోని విద్యార్థులకు వ్యాస రచన, క్రీడా పోటీలు, డ్రాయింగ్, స్పీచ్, పేరెంట్స్ మీటింగ్, బేటీ బచావో, బేటీ పడావో జాతీయ బాలికల దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడుతాయని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఫోర్‌మెన్ బోడ జబ్బార్ లాల్‌కుసన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఓసిపి 1 సిహెచ్‌పి ఫోర్‌మెన్ బోడ జబ్బార్ లాల్‌కు బహుజన సాహితి అకాడమీ సంస్థ తరుపున బెస్ట్ యోగా మాస్టర్ అవార్డుకు ఎంపికైన ఆహ్వానం అందుకున్న సందర్భంగా ఓసిపి 1 సిహెచ్‌పి రిలే డి కార్మికుల తరుపున సిఐటియు ఆర్జీ 3 కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రిలే డి ఫోర్‌మెన్లు, ఫిట్టర్లు, వెల్డర్లు, టెండాల్స్, మజ్దూర్ కార్మికులు, సిహెచ్‌పి నాయకులు రాజబాబు, రాజేష్, రాజనర్సు, ఐ.శ్రీనివాస్, కె.ఓదెలు, జి.రవీందర్, డి.మల్లయ్య, నర్సయ్య, దుర్గం నర్సయ్య, ఎన్.ప్రదాకాశ్, బి.రవీందర్, జి.గోపాల్ తదితరులున్నారు.



# పెద్దపల్లి నుండి భూపాలపల్లి వరకు నాలుగు లైన్ల రహదారి

- నాలుగు లైన్ల రోడ్డుతో మంథనికి మహార్థశ
- నాగెపల్లి నుండి పెద్దపల్లి వరకు ప్రారంభమైన రహదారి పనులు
- అభివృద్ధిని పరుగులెత్తిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు





**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మంత్రిగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కీలక భాద్యతలు స్వీకరించిన అనంతరం మంథని నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులెత్తిస్తు అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. మంథని నియోజకవర్గంలో రోడ్లను మరింత సుందరంగా తీర్చిదిద్దటానికిగాను కోట్లలో నిధులను తీసుకవస్తున్నారు. దీనిలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గం కేంద్రం నుండి భూపాలపల్లి నియోజకవర్గం కేంద్రం వరకు ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మారుస్తు నిదులు సైతం విడుదల చేయించిన మంత్రి శ్రీధర్‌బాబు నాలుగులైన్ల రహదారి పనులు మంథని మండలంలోని నాగెపల్లి గ్రామం నుండి పెద్దపల్లి వైపు నాలుగులైన్ల రహదారి పనులను ఆర్‌అండ్‌బి అధికారులు ప్రారంభించారు. ఈ నాలుగు లైన్ల రహదారి పనులకు నాగెపల్లి నుండి పెద్దపల్లి వరకు ప్రసుత్తం రూ. 47కోట్లు మంజూరైయ్యాయి. ఈ పనులు పెద్దపల్లి జిలా_ సరిహొద్దు గ్రామమైన సోమన్‌పల్లి న నుండి పెద్దపల్లి వరకు నాలుగులైన్ల రహదారిని నిర్మాణం చేస్తున్నారు. ఇంకా భూపాలపల్లి జిల్లాలోని కొయ్యూర్ నుండి భూపాలపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పనులు త్వరలో అధికారులు ప్రారంభించనున్నారు. ఈరోడ్డు నిర్మాణం చేపట్టాటానికి ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూములు తీసుకోవలసిన అవసరం లేకుండా నాలుగు లైన్ల రహదారిని నిర్మాణం చేయవచ్చునని ఆర్‌అండ్‌డి ఈఈ రాములు తెలిపారు. మంథని నుండి భూపాలపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంతలో రవాణా సౌకర య్యం మరింత మెరుగైయ్యే అవకాశాలు ఉంటాయి. గతంలో ఇసుక క్వారీల మూలంగా ఈ రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా తయారైయ్యాయి. ప్రస్తుతం నాలుగు లైన్ల రహదారిమూలంగా రోడ్డు ప్రమాదాలు కూడ జరుగకుండా ఉండే అవకాశాలు ఉంటాయి. మంథని నియోజకవర్గంలోని ప్రధాన రహదారి అయిన బూపాలపల్లి నుండి పెద్దపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన వాహనాలు త్వరితగతిన బోగ్గు రవాణా చేయటానికి వీలుటుంది. అదేవిధంగా ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మొరుగు పడే వీలుంటుంది. నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ చూపిన మంత్రి శ్రీధర్‌బాబుకు నియోజకవర్గం ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## 12 రోజుల్లో సిఎంఆర్ లక్ష్యం చేరకపోతే జరిమానా విదిస్తాం

- రైస్ మిల్లర్లకు జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ హెచ్చరిక



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 19, ప్రభాతవార్త:** రానున్న 12 రోజుల్లో సిఎంఆర్ లక్ష్యం చేరకపోతే సంబందిత రైస్ మిల్లర్లకు జరిమానా విదిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ హెచ్చరించారు. సిఎంఆర్ సరఫరాపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2022 -23 సీజన్ సిఎంఆర్ పన్నెండు రోజుల్లో ఇవ్వాలని ఆదేశించారు. గడువులోగా సిఎంఆర్ ఇవ్వకపోతే జరిమానా వేస్తామని నిబందనలు ఉల్లంఘించే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. సిఎంఆర్ రవాణాలో ఎలాంటి ఇబ్బందులున్నా పరిష్కరిస్తామని తెలిపారు. రైస్ మిల్లులో బియ్య మర పట్టించడం, తరలింపును పర్యవేక్షించేందుకు ఒక టీంను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం తమ కోసమే పని చేస్తుందన్న బావన ప్రజల్లో కల్పించాలి

- మున్సిపాలిటీ, విటిడిఏ పరిధిలో పెండింగ్ పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి
- అధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా వేములవాడ ఆలయ పరిసరాలను తీర్చిదిద్దాలి
- ముంపు గ్రామాల మత్స్యకారులకు కేజ్ కల్చర్‌పై అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కలెక్టరేట్‌లో వేములవాడ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 19, ప్రభాతవార్త :** వచ్చే ఫిబ్రవరిలో సమ్మక్క సారలమ్మ జాతర జరుగనున్న దృష్ట్యా ఇప్పటికే శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం భక్తుల తాకిడి పెరిగిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో విటిడిఏ, టెంపుల్, మున్సిపాలిటీ అభివృద్ధి పనులు, సాంకేతికదన్నుగా వరి పంట దిగుబడి పెంచేందుకు నా పంట పేరుతో రూపొందించిన మోబైల్ ఆదారిత అప్లికేసణన పనితీరు, కేజ్ కల్చర్ తదితర అంశాలపై సంబందిత అధికారులతో ప్రభుత్వ విప్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మార్చి మొదటి వారంలో మహ శివరాత్రి పర్వదినం ఉండడంతో మున్సిపాలిటీ, విటిడిఏ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేసి దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడను అద్యాత్మిక శోభ ఉట్టిపడేలా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం వచ్చే భక్తులకు ప్రత్యేక అనుభూతి కలిగేలా తీర్చిద్దాలన్నారు. శివరాత్రి జాతరకు ముందే వేములవాడ గుడి చెరువు అభివృద్ధి సుందరీకరణ పనులు ఇప్పటికే 80 శాతం పూర్తయ్యాయని అధికారులు స్పష్టం చేసినందున ల్యాండ్ స్కేపింగ్, ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, వాకింగ్ ట్రాక్, గ్రీనరీ పెంపు లాంటి పనులను వేగంగా పూర్తి చేయలన్నారు. జనవరి మొదటి వారం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి దర్శనం కోసం వేములవాడకు వస్తున్న దృష్ట్యా పరిశుభ్రత పెంచేందుకు, వాస్ రూంలు క్లీన్‌గా ఉంచేందుకు పట్టణాన్ని ఆలయాన్ని బాగాలుగా చేసుకుని షిఫ్ట్‌లవారిగా సానిటేషన్ బాద్యతలు అప్పగించాలన్నారు. శివరాత్రి జాతరను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ కార్యచరణ సిద్దం చేసుకోవాలని శివార్చన స్టేజిని శివరాత్రిలోగా సిద్దం చేయలన్నారు. భక్తులు సులబంగా దర్శనం చేసుకునేలా మూడు క్యూలైన్‌లు ఏర్పాటు చేయలన్నారు. విఐపిలో పాటు సాదారణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ వేరువేరుగా క్యూలైన్‌లు ఏర్పాటు చేయలన్నారు. విఐపిల కోసం ప్రత్యేకంగా బ్రేకు దర్శనం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అన్నారు. దర్మగుండంలో శానిటేషన్ ఇంప్రూవ్ మెంట్, నీటి శుద్ది కోసం చర్యలు చేపట్టలన్నారు. ఇప్పటికే మంజూరైన ఐదు కోట్లతో వేములవాడ పట్టణంలో ఉనన సినారె ఆడిటోరియంను పరిశీలించి ఆధునీకరణ చేయవచ్చో లేదో ఆర్‌అండ్‌బి అధికారులు అద్యయనం చేసి కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయినందున విద్యుత్ సహ ఇతర పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంబానికి సిద్దం చేయలన్నారు. వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్, జవహర్ లాల్ నెహ్రు మార్కెట్, మూలవాగు, చిల్డ్రన్ పార్క్ వద్ద గల వీది వ్యాపారులతో సమావేశం నిర్వహించి ముందుకు వచ్చే వ్యాపారులను శ్యామకుంట మార్కెట్‌లో విక్రయాలు చేసుకునేలా ఏర్పాట్లు చేయలన్నారు. ముంపు గ్రామాలలోని ప్రజల జీవనోపాదుల కల్పనకు కార్యచరణ సిద్దం చేయాలని 15 ముంపు గ్రామాలలోని మత్స్యకారులకు కేజ్ కల్చర్‌పై అవగాహన కల్పించేందుకు సాద్యమైనంత త్వరలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయలన్నారు. కేజ్ కల్చర్‌కు మిడ్ మానేర్ జలాశయం ఎలా అనువైందో వివరిస్తూ కేజ్ కల్చర్ వలన కలిగే ఆర్థిక ప్రయోజనాలను పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా అర్థం అయ్యేలా వివరించాలని ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో పంట విత్తే నాటి నుంచి కోతకు వచ్చి విక్రయించే దశ వరకు వరి పంట ఉత్పదకతకు, క్వాలిటీకి, నా పంట అనే మోబైల్ ప్లాట్‌పాం అన్ని విదాలుగా అనువుగా ఉన్నందును దీనిని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని అదికారులకు సూచించారు. అప్పర్ మానేరు డ్యాం కింద ఆయకట్టు 13 వేల ఎకరాల సాగుకు 10 వేల ఎకరాలకు నీరు అందుతున్న దృష్ట్యా మిగతా 3 వేల ఎకరాలకు కూడ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గత వర్షకాలంలో జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువుల మరమ్మతుల కోసం అనుమతులు, నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్దం చేసి పంపాలని ఇరిగేషన్ అధికారులకు ప్రభుత్వ విప్ సూచించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ శివరాత్రి జాతర మార్చి మొదటి వారంలో జరగనుండడం సమ్మక్క సారలమ్మ జాతర దృష్ట్యా ఆలయానికి రద్దీ పెరిగినందున భక్తులకు ప్రశాంతంగా దర్శనం అయ్యేలా ఆయల అధికారులు చర్యలు చేపట్టలన్నారు. తగిన్ని మరుగుదొడ్లు,, డ్రెస్సింగ్ రూంలు పెంచడం, మంచినీరు అందుబాటులో ఉండేలా చూడలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, వేములవాడ ఆర్‌డిఓ మదుసూదన్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, పంచాయితీ రాజ్ ఈఈ సూర్యప్రకాష్, పబ్లిక్ హెల్త్ ఈఈత సంపత్, ఆర్‌అండ్‌బి ఈఈ శ్యాం సుందర్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ విజయ్ కుమార్, ఇంట్రా ఈఈ జానకి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆలయ ఈఈ రాజేశ్, పర్యాటక శాఖ డిఈఈ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364